1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
మంగళవారం | మార్చి 11, 2025 | www.navatelangana.com

ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
- ప్రజావాణికి 82 ఫిర్యాదులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు .కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమానికి 82 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్, అదనపు కలెక్టర్లు కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లోకల్ బాడి అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు కలెక్టర్ రెవిన్యూ మోహన్ రావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సేవలు మరువలేనివి : హెచ్‌ఎం

నవ తెలంగాణ- మిడ్జిల్



గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికుల సేవలు మరువలేనివని ప్రధానోపాధ్యాయులు మోహన్ అన్నారు. మహిళాదినోత్సవ సందర్భంగా మండలంలోని రాణి పేట పాఠశాలలో ఆశా కార్యకర్తలకు, అంగన్వాడి వర్కర్లకు, స్కావెంజర్కు, పారిశుద్ధ కార్మికులకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం పాఠశాల ఘనంగా స్వయం పరిపాల దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు తోటి విద్యార్థులకు విద్యను బోధించారు.ప్రధానోపాధ్యాయురాలుగా అమీనా సిద్దిక, ఆరు మంది విద్యార్థులు ఉపాధ్యాయులైనారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ప్రభావతి, పాఠశాల చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

నవతెలంగాణ- నవాబ్ పేట



మండల పరిధిలోని కొండాపూర్, నవాబ్ పేట పాఠ శాలలో మండల విద్యాశాఖ అధికారి నాగ్య నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రాథమిక పాఠశాల నవాబు పేట ప్రాథమికోన్నత పాఠశాల కొండాపూర్ పాఠశాలలను ఎఫ్ ఎల్ఎన్ మండల స్థాయి టీం మానిటరింగ్ చేశారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి తెలంగాణ ఎస్సీఈఆర్టీ నిర్వహిస్తున్నటువంటి ఎఫ్.ఎల్.ఎన్ రెండవ తరగతి అసెస్మెంట్ ప్రక్రియలను కూడా ప్రాథమిక పాఠశాలలో పరిశీలించి టాంజారిన్ యాప్ గురించి ,టాస్క్ సీట్లను పరిశీలించి అసెస్మెంట్ నిర్వహణకు వచ్చిన ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ కు సక్రమంగా నిర్వహించుటకు గాను తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి నాగ్య నాయక్. మానిటరింగ్ టీం సభ్యులు శ్రీనివాస్, జగదీశ్వర్ రెడ్డి, సరోజ , ప్రకాష్ పాల్గొన్నారు

ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి: ఎంపీడీవో

నవతెలంగాణ- నవాబ్ పేట..

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జయరాం నాయక్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రస్థాయి అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలి అని ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు, సోమవారం మండల కేంద్రము లోని ఎంపీడీవో సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు కూలీలకు వేసవి సందర్భంగా వడదెబ్బ తలవకుండా ముందస్తు జాగ్రత్తగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని సూచించారు.తాగునీటిని అందుబాటులో ఉంచాలని సూచించారు.గ్రామాల్లోని మౌలిక వసతులు, తాగునీటి సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ ,ఎంపీఓ బద్రునాయక్, ఏపీవో జ్యోతి ఈసీ నర్సింహచారి, క్షేత్రస్థాయి అధికారులు జైపాల్ రెడ్డి, విక్రమ్, శివ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో మోకాల మార్పిడీ సర్జరీ మళ్ళీ ప్రారంభించాం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



కొంత కాలంగా ఆసుపత్రిలో ఆగిపోయిన మోకాళ్ళ మార్పిడి సర్జరీ ని తిరిగి ప్రారంభించినట్లు ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ తెలిపారు. సోమవారం సర్జరీ చేసి చేయించుకున్న ఇద్దరు పేషెంట్లతో విలేకరులతో మాట్లాడినారు.గత కొంత కాలంగా ఆస్పత్రిలో ఆగిపోయి (మోకాలి మార్పిడి) సర్జరీల తిరిగి ప్రారం భించారు.డా.రమేష్,ఆర్థోపెడిక్ విభాగాధిపతి నేతృత్వం లో మొట్ట మొదటి సారిగా తుంటి ఎముక మార్పిడి సర్జరీ నీ విజయవంతంగా నిర్వహిం చినట్లు వెల్ల డించారు.ఇదే ఆపరేషన్ ప్రైవేటు ఆస్పత్రిలో 3-4 లక్షలకు పైగా ఖర్చు అయే ఈ తుంటి ఎముక మార్పిడి సర్జరీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహించామని పేర్కొన్నారు.శస్త్ర చికిత్స నిర్వహించిన వైద్య బృందం లోడా. మాధవి, డా. శివరామ్ నాయక్, ప్రొఫెసర్డా. ప్రవీణ్, డా.లాలూనాయిక్, అసిస్టెంట్ ప్రొఫెసర్. ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-మిడ్జిల్



మండలంలోని వేముల, మసిగుండ్లపల్లి, రాణిపేట ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యా యులైన కోటి విద్యార్థులకు విద్యను బోధించారు. వేముల పాఠశాలలో కలెక్టర్గా విజయలక్ష్మి, ఆర్జెడిగా జిషత్ మండల విద్యాధికారిగా శివప్రసాద్ ఉపాధ్యా యురాలుగా నాగలక్ష్మి, బస్సు గుండ్లపల్లి పాఠశాలలో.12 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ విధులు నిర్వహించారు.మండల విద్యాధికారిగా అక్షర,పాఠశాల ప్రధానో పాధ్యాయులుగా సౌమ్య తమ విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సరస్వతి ,పాఠశాల ప్రధానో పాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి, మదమ్మ, ఉపాధ్యాయులు రాజేష్ ,కృష్ణయ్య రీనా, పాషా, సిఆర్పి నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

భూమి కబ్జాపై ప్రజావాణిలో ఫిర్యాదు

నవతెలంగాణ- నవాబ్ పేట



మండల పరిధిలోని చౌడూరు గ్రామంలో వ్యక్తి తన ఇంటి పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని కబ్జా చేసేందుకు చూస్తున్నారని అదే గ్రామానికి చెందిన వ్యక్తి సురేష్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత అధికారుల దేనని ప్రభుత్వ భూమికి రక్షణ కల్పించాలని కోరారు. గతంలో కూడా సంబంధించిన అధికా రులకు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ- నవాబుపేట

మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో విజయ కార్డియక్ మిటర్నిటీ మేటర్నిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం కొల్లూరు గ్రామపంచాయతీ దగ్గరలో బీపీ,షుగర్ వ్యాధులకు ఉచిత మందుల పంపిణీ చేస్తున్నట్లు డాక్టర్ చందులాల్ రాథోడ్ ఒక ప్రకటన లో తెలిపారు.ఉమ్మడి కొల్లూరు గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

నవతెలంగాణ-బాలానగర్



విజన్ వాలంటరీ ఆర్గనైజేషన్ బాలమురళీకృష్ణ ఫౌండర్ హైదరాబాద్ వారు జన్మదిన సందర్భంగా బాలానగర్ మండల పరిధిలోని గౌతాపూర్. బోడ జానంపేట.. వనమోనిగూడ. నాణ్యతాండ ప్రభుత్వ పాఠశాలలో విద్య నేర్చుకుంటున్న బాలబాలికలకు ఆర్గనైజర్ ఆవుల మంద రమేష్ సోమవారం 600కు పైగా విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం ఆర్గనైజర్ రమేష్ మాట్లాడుతూ బాలమురళీకృష్ణ ఫౌండర్ జన్మదిన సందర్భంగా బాలానగర్ మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలకు బాలిక బాలురకు బ్యాగులు పంపిణీ చేయడం ఎంతో గర్వకారణమని ఆయన అన్నారు. వచ్చే సంవత్సరం ప్యాడ్లు పెన్నులు నోటు పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

చదువుల తల్లి సావిత్రి బాయి పూలే

- మహిళలు జగతికి మూలం
- సమాజంలో మహిళ ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకం
- ఘనంగా సావిత్రిబాయి వర్ధంతి
- ప్రజా సంఘాల నాయకులు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహిళలు జగతికి మూలమని,సమాజంలో బడుగు బలహీన వర్గాలే కాకుండా అన్ని వర్గాల మహిళలకు చదువు తల్లి సావిత్రిబాయి పూలే అని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మాణిక్యం రాజు అన్నారు.సావిత్రిబాయి పూలే 128 వర్ధంతినీ కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) కార్యాలయం దగ్గర సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లెల మాణిక్యం రాజు మాట్లాడుతూ మహిళా సంఘసంస్కర్త ఉపాధ్యాయుని రచయిత్రి నిమ్న వర్గాలకే కాకుండా అన్ని వర్గాల మహిళలకు విద్య ఎంతో ముఖ్యమైనదని ఇల్లాలి చదువు ఇంటికి దీపంగా వెలుగునిస్తుందన్నారు.పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించిన మొదటి ఉపాధ్యాయురాలు ఆ మహాతల్లి, ఈ పాఠశాల నడవడం ఇష్టం లేక ఉన్నత అగ్రవర్గాలకు నచ్చలేదు,. మూసివేయాలని ఎంతో ప్రయత్నం చేశారు. ఆమెపై వేధింపులకు, భౌతిక దాడులకు పూనుకున్నారు. పాఠశాలకు నడిచి వెళ్లే దారిలో ఆ తల్లి పై బురద చల్లడం పేడ రాళ్లు విసరడం అసభ్య పదజాలంతో తిట్టడం చేసేవారని తెలిపారు.సమాజ అభివృద్ధికి ఆమె ఉంతో కృషిచేశారని తెలిపారు. కార్యక్రమ కేవీపీఎస్ టౌన్ కార్యదర్శి ఆది విష్ణు, నాయకులు భాస్కర్, సురేష్, విజయ్ నరేష్,భగవంతు, ఆభి తదితరులు పాల్గొన్నారు

మహబూబ్ నగర్ : మహిళ జరుగుతున్న అగత్యాలకు వ్యతిరేకంగా సావిత్రి బాయి పూలే స్పూర్తితో మహిళ హక్కుల కోసం పోరాటాలు ఉధృతం చేద్దామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు.సోమవారం సీఐటీయూ జిల్లా కమిటీ, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్పిఆర్డి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా కార్యాలయంలో చదువుల తల్లి సావిత్రి బాయి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమూర్తి మాట్లాడుతూ దేశంలో మొదటి మహిళా గురువుగా, సామాజిక సమస్యలపై నికరంగా పోరాడిన సావిత్రిబాయి పూలే వర్ధంతిని విస్తృతంగా జరుపుకోవాలన్నారు. ఆమె చదువుల తల్లిగా చిన్న వయసులోనే పెళ్లి చేసుకుని భర్త ప్రోత్సాహంతో





మహిళలకు చదువులు చెప్పి ఎంతో మందిని విద్యావంతులను చేసిందన్నారు. భర్త జ్యోతిబాపూలే స్థాపించిన సత్య సమాజ్శోదక్ ను ముందుకు నడిపి దత్తపుత్రుడు ను డాక్టర్ చదివించి, ఫ్రీ మెడికల్ క్యాంప్ ఆ రోజుల్లోనే నిర్వహించి సామాన్యులకు వైద్యం అందించే రకంగా ప్రోత్సహించిందన్నారు.కార్యక్రమంలో రామకృష్ణ, భానుప్రకాష్, మొగులయ్య కేవీపీఎస్ పట్టణ అధ్యక్షులు విష్ణువర్ధన్, జహంగీర్, సురేష్, విజయ్ కుమార్, వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు

జడ్చర్ల: చదువుల తల్లి సావిత్రి బాయి పూలే వర్ధంతి ని పురస్కరించుకొని సోమవారం జడ్చర్ల మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో సావిత్రి బాయి పూలే, జ్యోతి రావు పూలే విగ్రహలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. బీసీ జాగృతి సేన నాయకులు, బీసీ జాగృతి సేన మండలఅధ్యక్షులు నిరంజన్ ప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు, బీసీ జాగృతి సేన కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్ లు మాట్లాడుతూ. మను ధర్మ శాస్త్రనికి చమరగీతం పాడి, దళిత, బహుజన మహిళలు కు విద్యా నేర్పి అసమానతలను తొలగించడానికి విశేషకృషి చేశారని గుర్తు చేశారు.కార్యక్రమంలో బీసీ జాగృతి సేన నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగం పేట్ శేఖర్,కార్యదర్శి రామస్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బీమ్ రాజ్, సామాజిక వేత్త గోనెలా రాదా కృష్ణ,పోలేపల్లి రాఘవేందర్,మహేష్, రాము,చంద్రయ్య, రాజు పాల్గొన్నారు

ఉదండాపూర్ భూనిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రాములు
- నిర్వాసితుల పోరాటానికి సీపీఐ(ఎం) మద్దతు
- భూ నిర్వాసితుల రిలే నిరాహార దీక్ష

నవతెలంగాణ-జడ్చర్ల

భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్ అన్నారు.జడ్చర్ల మండలం ఉదండాపూర్ భూ నిర్వాసితులు పునరావాస ప్యాకేజీ కోసం గత 30 రోజుల నుంచి చేస్తున్న రిలే నిరాహార దీక్షకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ వెళ్లి మద్దతు తెలిపారు. అనంతరం దీక్షలో పాల్గొని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, కిల్లె గోపాల్ మాట్లాడుతూ గత నెల రోజులుగా ఉదండాపూర్ గ్రామ భూ నిర్వాసితులు నిర్వహిస్తున్నటువంటి రిలే నిరాహార దీక్షలు - ధర్నాలు వారి యొక్క న్యాయమైన సమస్యలను కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని





వారు డిమాండ్ చేశారు. ఆర్ఆర్ ప్యాకేజీ ప్రకారం పునరావాసం ఏర్పాటు చేసి నష్టపరిహారం రూ.25 లక్షలు ఇవాలన్నారు. భూ నిర్వాసితుల కోసం కాలనీ ఏర్పాటు చేసి అందులో గుడి, బడి, చర్చి ఉండేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మార్చిలో ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్లో ఉదండాపూర్ భూనిర్వాసితుల సమస్యలను ఎజెండాగా పెట్టి చర్చించాలని వారు డిమాండ్ చేశారు. 300 గజాల ఇల్లు స్థలాన్ని కేటాయించాలని అడిగినందుకు జడ్చర్ల పోలీస్ స్టేషన్లో 13 మంది పై కేసులు పెట్టారన్నారు. పెట్టిన కేసులను వేంటనే కొట్టివేయాలని కోరారు. భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించని యెడల భూ నిర్వాసితులను, రైతులను ఐక్యం చేసి చలో కలెక్టరేట్, చలో అసెంబ్లీ పాదయాత్ర నిర్వహిస్తామని వారు ప్రభుత్వానికి హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఎం దీప్లా నాయక్, పి జగన్, కడియాల మోహన్, సత్యయ్య, వెంకటయ్య,రామకృష్ణ, శ్రీనివాస్,హబీబ్,అయ్యలప్ప, శంకర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

విద్యానిధి కి భారీగా విరాళం



నవతెలంగాణ-మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ విద్యా నిధి కి 10 లక్షల రూపాయల భారీ విరాళాన్ని మై హోం గ్రూప్స్ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ప్రతినిధి శ్రీనివాస్ చింతం , మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కలెక్టర్ చాంబర్ లో అందజేశారు. అలాగే మహబూబ్ నగర్ కు చెందిన పురుషోత్తం రెడ్డి కూడా విద్యా నిధికి 5 వేల రూపాయల చెక్కు ను కలెక్టర్ కి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాత్రికేయుల తో మాట్లాడుతూ మహబూబ్ నగర్ విద్యా నిధిని ఈ సంవత్సరం జనవరిలో ప్రారంభించడం జరిగింది. ఈ విద్యా నిధిని మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు, ప్రభుత్వ విద్యా సంస్థలో అత్యవసరమైన మౌళిక వసతుల కల్పన కోసం ప్రభుత్వ అధికారుల ద్వారానే ఖర్చు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ లో విద్యా నిధి, దాని ద్వారా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుసుకున్న జిల్లా వాసి, ప్రముఖులు మై హెూం అధినేత శ్రీ జూపల్లి రామేశ్వర్ రావు వారి కుటుంబ సభ్యులు మహబూబ్ నగర్ విద్యా నిధికి సోమవారం 10 లక్షల రూపాయల చెక్కును మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్‌కి అందజేశారు. పదో తరగతి పూర్తి చేసి రానున్న విద్యా సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరే విద్యార్థులకు హన్వాడ మండలంలోని వేపూర్ నుంచి, అలాగే మహబూబ్ నగర్ మండలం లోని మన్యంకొండ నుంచి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ కళాశాల వరకు విద్యార్థులను తీసుకొచ్చి తిరిగి వారిని వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.మహబూబ్ నగర్ పట్టణం లో ఉన్న స్థితిమంతులు,విద్యావంతులు మహబూబ్ నగర్ విద్యా నిధి కి విరి విరిగా విరాళాలు ఇవ్వాలన్నారు.కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, మాజీ కౌన్సిలర్ శంకర్,ఎం.ప్రవీణ్ కుమార్, పురుషోత్తంరెడ్డి, పాల్గొన్నారు.

కరాటే పోటీలో కొల్లూరు విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ -నవాబ్ పేట



రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలో ఈగల్ కుంపు అకాడమీ ఆధ్వర్యంలో ఓపెన్ నేషనల్ ఛాంపియన్‌షిప్-2025 నిర్వహించిన టోర్న మెంట్లో కొల్లూరు జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు పార్టిసిపేట్ చేసి పటాస్ విభాగంలో ఎం.చందు ఫస్ట్ ప్లేస్ సాధించాగా. స్పైరింగ్ విభాగంలో జై.సాయి కృష్ణ ఫస్ట్ ప్లేస్ సాధించాడు. గెలుపొందిన విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చేతుల మీదుగా మెడల్స సర్టిఫికెట్స్ అందజేశారు విషయం మాస్టర్ బాలరాజ్ ఒక ప్రకటన తెలిపారు.

దేశ అభివృద్ధి మహిళలతోనే సాధ్యం

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్

నవతెలంగాణ జడ్చర్ల

దేశ అభివృద్ధి మహిళలతోనే సాధ్యమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్ అన్నారు. జడ్చర్ల మున్సిపల్ పట్టణం 5వ వార్డ్ నాగసాలలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం, సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్..... ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని ఒక సెలబ్రేషన్ విధంగా కాకుండా ఉద్యమ స్పూర్తితో నిర్వహించాలని వారు మాట్లాడారు.1908 సంవత్సరంలో అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ఓటు హక్కు కోసం, మెరుగైన జీవితాల కోసం, పని గంటల రద్దు కోసం, విద్య వైద్యం ప్రభుత్వపరంగా అందించాలని 15 వేల మంది మహిళలు చంటి పిల్లలను ఎత్తుకొని పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు.1975 లో ఐక్యరాజ్యసమితి మార్చి8 ను... అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం



గా... గుర్తించిందని వారు కొనియాడారు. నిత్యం దేశంలో ఏదో చోట ప్రతి 15 నిమిషాలకు మహిళలపై దాడులు హత్యలు హత్యాచారాలు జరుగుచున్నాయని వాటిని నియంత్రించేందుకు ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని వారు మాట్లాడారు.ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు మహిళలు సుమానందిని, జ్యోతి, సరస్వతి, శారద, లావణ్య, స్వాతి, వెంకటమ్మ యాదమ్మ సంధ్య రాధిక సుజాత సుందరమ్మ శ్యాంసుందర్ కరుణాకర్ సాయిలు లక్ష్మమ్మ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు లేనిది సమాజం లేదు : ఎంఈఓ



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్

మహిళలు లేనిది సమాజం లేదని ,మహిళలు ప్రపంచన్నికి పట్టుకొమ్మలాంటి వారు.సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర చాలా కీలకమని విద్యాశాఖ అధికారి అనిశెట్టి సుధాకర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రావు అన్నారు. రాజాపూర్ మండల కేంద్రంలోని మండల కేంద్రంలో మహిళ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న మహిళ ఉపాధ్యాయురాలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాష్ రావ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాలలో ఓటు హక్కు కూడా లేకుండే ఉండే రోజుల నుండి దేశాన్ని శాసించే స్థాయికి రావడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ రోజు దేశ అధ్యక్షురాలు మహిళ,దేశ రాజధాని ఢీల్లి మహిళ ముఖ్యమంత్రి కావడం చాలా గొప్ప విషయమన్నారు..అదే విధంగా తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి,, ఎస్.పీ జానకీ మహిళలు.దేశంలో అన్నిరంగాల్లో మహిళలు ఉండడం చాలా సంతోషం మరియు దేశం గర్వించే విషయమన్నారు మహిళలు లేనిది సమాజం లేదు ,మహిళలు ప్రపంచన్నికి పట్టుకొమ్మలాంటి వారు.సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర చాలా కీలకం.మహిళకు యాభై శాతం రిజర్వేషన్ ఇవ్వడం చాలా గొప్ప విసయం.అదే విధంగా కొందరు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహిళలకు ఇచ్చే ఒక పండుగ మహిళ దినోత్సవం.మహావిరులను తయారు చేసిన మహా మహిళలు.భూమి మీద మహిళ శక్తి చాలా గొప్పది. తల్లి బిడ్డలకు ముందు ఉంటుంది.మనిషికి దారి చూపించేది మహిళలు.మహిళలకు సమాజంలో పురుషులు తోడుగా ఉండాలి,స్వర్గం కంటే గొప్ప మనుసు కలిగిన వ్యక్తి తల్లి. మాతృభాష తల్లి నుండే ఏర్పాటు కావడం జరిగిందన్నారు. భవిష్యత్ మహిళమానులది వారు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ,పాఠశాల ప్రధానోపాధ్యాయులుసంజీవ్ రెడ్డి,సరళ,రాధ,గోపికాంత్ రెడ్డి ,శ్రీనివాస్,కానిస్టేబుల్ కవిత,అంజలీ ,జవర్ధన్ రెడ్డి,స్వరాజ్య లక్ష్మీ,శ్యామ్ సుందర్,ఎల్లయ్య,మోజస్,రవీందర్ రెడ్డి, సరోజ, రమాదేవి, వెంకటమ్మా,విజయ భాస్కర్ , వివిధ పాఠశాలలా ఉపాధ్యాయురాలు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్‌లో విద్యార్థులకు పతకాలు



నవ తెలంగాణ మహబూబ్ నగర్

హైదరాబాదులోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో తెలంగాణ స్పోర్ట్స్ కరాటేడు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ లో జిల్లా కేంద్రానికి చెందిన విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే డూ ఇండియా పట్టణ ఉపాధ్యక్షులు, సీనియర్ కరాటే మాస్టర్ నవీన్ కుమార్ తెలిపారు. అండర్ 10 ఏళ్ల - 30 కిలోల విభాగం కుమితే లో సాయి వర్షిని బంగారు పతకం, 15 ఏళ్ల బాలుర విభాగం కటా లో హృతిక్ కుమార్ దుర్గా కాంస్య పతకం, 12 ఏళ్ల కుమితే విభాగంలో హరిణి కాంస్య పతకం, 10 ఏళ్ల విభాగం -25 కేజీల కేటగిరిలో ఐశ్వర్య కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. 12 ఏళ్ల విభాగంలో కటా లో సింధు పాల్గొనట్లు తెలిపారు. విద్యార్థులకు తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డూ అసోసియేషన్ ట్రెజరర్ రామస్వామి పతకాలు, సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులను సోమవారం జిల్లా కేంద్రంలో అభినందించారు. విద్యార్థులు పతకాలు సాధించడం పట్ల జీకే షోటోకాన్ ఫౌండర్ చీఫ్ జి. కృష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు కరాటే శిక్షణ అందజేస్తున్న మాస్టర్ నవీన్ కుమార్ ను అభినందించారు.

ప్రజావాణికి తొమ్మిది ఫిర్యాదులు :ఎస్పీ గిరిధర్



నవతెలంగాణ-వనపర్తి రూరల్

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి తొమ్మిది ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఫిర్యాదులను స్వీకరించి వరి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుదారుల సమస్యలను త్వరి తగలిన పరిష్కరించాలని సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐ, ఎస్సైలకు ఫోన్ ద్వారా ఆదేశించారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గర అయ్యేలా శాంతి భద్రతల్లో పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి ఆరు భూ సంబంధిత ఫిర్యాదులు, రెండు పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు, ఒకటి భార్యాభర్తల ఫిర్యాదులు అందాయని ఆయన తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
మంగళవారం | మార్చి 11, 2025 | www.navatelangana.com

అంబులెన్స్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-వీపనగండ్ల

ఉమ్మడి మండల ప్రజలు అత్యవసర సమయాల్లో 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగించుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, 108 అంబులెన్స్ జిల్లా కోఆర్డినేటర్ రత్నం అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ ఉమ్మడి మండలంలో ఆయా గ్రామాల్లోని గర్భిణులకు పురిటి నొప్పిలు వచ్చినా, ప్రమాదాలు జరిగినప్పుడు, పురుగు మందులు సేవించి నప్పుడు, గుండెనొప్పి, గాయపడ్డ వంటి సంఘటనలు, పాము, తేలు వంటి విషసర్పాలు కాటు వేసినా చికిత్స కోసం పెద్దాసుపత్రికి తరలించేందుకు 108 అంబులెన్స్‌ను వినియోగిం చుకోవాలని సూచించారు.

సమస్యల పరిష్కారం కోసం ధర్నా



గ్రామ కార్యదర్శికి వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ-ఆత్మకూరు

అమరచింత మండలం చంద్రప్ప తండాలో సమస్యలను పరిష్కరించాలంటూ సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రమేష్ మాట్లాడుతూ చంద్రప్ప తండా గ్రామపంచాయతీలో డ్రైనేజీ , సీసీ రోడ్ల సమస్య ఉపాధి హామీ పథకం కింద వేయవలసిన నక్షబాట గల రోడ్లన్నీ ఇప్పటివరకు వేయలేదన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం గానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులను విస్మరించాయన్నారు. తండాలు ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేసినా అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు పనులను వెంటనే చేపట్టాలని, ఉపాధి హామీ పథకం కింద చిన్నచింతకుంట వెళ్లే రోడ్డుని నక్ష బాట రోడ్డుని వెంటనే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కలెక్టర్ స్పందించి గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు అజయ్, నర్సింహా, రవి నాయక్, రాఘవ నాయకులు వెంకటేష్ నాయక్, పుల్య నాయక్, హరియా నాయక్ , హన్మంతా నాయక్, రవి నాయక్, పాక్య నాయక్, పాండు నాయక్, రమేష్ నాయక్, శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి, రాజు



బాధిత రైతులతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ-పెబ్బేరు

పశుగ్రాసం దగ్ధంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.బాల్‌రెడ్డి, మండ్ల రాజు అన్నారు. పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతో దాదాపు 8 గడ్డివాములు పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. సోమవారం సీపీఎం పెబ్బేరు మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు దగ్ధమైన గడ్డివాములను పరిశీలించి రైతులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి, మండ్ల రాజు మాట్లాడుతూ గుమ్మడం గ్రామంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గ్రామానికి చెందిన రైతులు నరసింహ, బాలమసి, కృష్ణయ్య, మాసులకు చెందిన వరి గడ్డివాములు, బుడ్డ పొట్టుకు నిప్పంటించడంతో దాదాపు రూ.2 లక్షల విలువైన పశుగ్రాసం దగ్ధమైందన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, వారికి నష్టపరిహారం చెల్లించి, పశువులకు పశుగ్రాసం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పెబ్బేరు శాఖ కార్యదర్శి ఎం.డి.పెద్దఖాజా, మాజీ ఎంపీటీసీ జి.బాలయ్య, గుమ్మడం సీపీఎం నాయకులు వెంకటస్వామి, గ్రామ పెద్దలు చెన్నయ్య, నాగేష్, రైతులు కృష్ణయ్య, మాసూం, వెంకటేశ్వర్లు, బాలమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు క్షమాపణ చెప్పాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్



వినతి పత్రమిస్తున్న నాయకులు

నవతెలంగాణ-మదనాపురం

పెండింగ్ వేతనాలు చెల్లించాలన్న గామపంచాయతీ కార్మికులను దొంగలుగా సంభోదించిన పాలెం గ్రామ కార్యదర్శి నగేష్ కార్మికులకు క్షమాపణ చెప్పాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్ డిమాండ్ చేశాడు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని, జీవో నెం.60 ప్రకారంగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలను పెంచాలని సూచించారు. కరోబార్, బిల్ కలెక్టర్లను స్పెషల్ స్టేటస్ కల్పించి, బకాయి వేతనాలు తెలుపులో జరుగుతున్న జ్యాప్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం జీపీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ,వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో జీపీ కార్మికులు రాములు, తిరుపతయ్య ,గోపాల్, చందు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు మాజీ మంత్రి అభినందనలు

నవతెలంగాణ -వనపర్తి రూరల్

సిల్వర్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన డిస్టిక్ బ్యాట్మెంటన్ పోటీలలో డబుల్స్, సింగిల్స్ విభాగంలో విజేతలుగా నిలిచిన సయ్యద్, జిశాన్లను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ క్రీడలు శారీరక ఉల్లాసంతో పాటు మానసికంగా దృఢంగా ఉంటారని ఆయన అన్నారు. చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, యువత లక్ష్యాలను కలిగి ఉండి ప్రణాళికను ఏర్పరచుకొని అనుకున్న లక్ష్యాన్ని చేరాలన్నారు.

చంద్రఘడ్ లిఫ్ట్ మోటార్లు ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూరు

అమరచింత మండల పరిధిలోని చంద్రగడ్ లిఫ్టును సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. రూ. 25 లక్షలతో మరమ్మతులు చేయించిన లిఫ్ట్‌ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశానుసారం టీపీసిసి కల్లు గీత సెల్ రాష్ట్ర చైర్మెన్ కేశం నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ప్రారంభించి నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ డీఈ నారాయణ , ఏఈ నారాయణ, వంశీ కృష్ణ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి గారు,చుక్క ఆశిరెడ్డి , వసంత్ రెడ్డి ,వెంకట్ రెడ్డి గారు,వెంకటయ్య ,ప్రభాకర్ రెడ్డి ,నల్లా రెడ్డి ,శంకర్, జనార్దన్ రెడ్డి ,శరత్ కుమార్ , రంగారెడ్డి ,చెన్నా రెడ్డి గారు, నాగిరెడ్డి, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అరె కటికల మహాసభ జయప్రదం చేయండి

నవ తెలంగాణ- వీపనగండ్ల

హైదరాబాదులోని రవీంద్రభారతిలో మంగళవారం నిర్వహించే ఆరెకటికల మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ ఆరెకటికల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ లక్ష్మోజి అన్నారు. చిన్నబ్బాయి మండల కేంద్రంలో ఆరెకటికెల మహాసభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతారన్నారు. జిల్లాలోని ఆరెకటికలు అధిక సంఖ్యలో పాల్గొని మహా సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు జి, నర్సోజి, నాగోజి ,వెంకటరమణ జి తదితరులు పాల్గొన్నారు

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- కలెక్టర్ ఆదర్శ్‌సురభి



పోస్టర్లు విడుదల చేస్తున్న కలెక్టర్, జిల్లా వైద్యశాఖ అధికారులు

నవతెలంగాణ-వనపర్తి

వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ తగలకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో డీఎంహెచ్ఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎన్పిసీహెచ్ హీట్ వేవ్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎండల తీవ్రత వల్ల ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు చేసుకోవాలని, అత్యవసర పనులు ఉంటే మాత్రమే మధ్యాహ్నం బయటకు వెళ్లాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఎండల తీవ్రతపై అప్రమత్తమై తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బయటకు వెళ్ళినప్పుడు తాగునీరు వెంట తీసుకెళ్లాలని, వీలైనప్పుడల్లా తగినంత నీరు తాగాలని సూచించారు. అదేవిధంగా, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఆరు బయట పనిచేసే కార్మికులు ఎండల నుంచి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేళల్లో బయటికి వెళ్లే సమయంలో కాటన్ దుస్తులు ధరించి, గొడుగు గాని టోపి గానీ పెట్టుకొని వెళ్లాలని సూచించారు. ఎండ దెబ్బ తగిలిన లక్షణాలు కనిపిస్తే వెంటనే చల్లని ప్రదేశానికి వెళ్లి ద్రవపదార్థాలు తాగి వైద్య సహాయం పొందాలని విజ్ఞప్తి చేశారు. చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా రూపొందించిన వడదెబ్బ నుండి రక్షించుకుందాం అనే గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరిం చారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు జీ.వెంకటేశ్వర్లు, యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వివిధ జిల్లా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అర్జీలను వేగంగా పరిష్కరించాలి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్క రించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జి.వెంకటేశ్వర్లు, యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 51 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్‌లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

- ఎస్పీరావుల గిరిధర్
- శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో సీసీ కెమెరాల ప్రారంభం



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్పీ గిరిధర్

నవతెలంగాణ-పెబ్బేరు

నేరాలను నియంత్రించడంతో పాటు నేరస్థులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకంగా నిలుస్తాయని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం శ్రీరంగాపూర్ మండల కేంద్రం, గ్రామాల్లో దాతలు, ప్రజల భాగస్వామ్యంతో పోలీసుశాఖ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, కంట్రోల్ పాయింట్లను శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో సీసీ కెమెరాలు అందుబాటులోకి వస్తున్నాయని, వీటిని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం ద్వారా నేర రహిత సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. కేసులును ఛేదించడంలో, దొంగతనాలు జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని అప్పుడే గ్రామీణ ప్రాంతాల్లో నేరాలను నియంత్రించడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రశాంత వాతావరణం కల్పించందుకు అవి ఉపయోగపడతాయన్నారు. అంతే కాకుండా రోడ్డు ప్రమాదాలు జరిగే సందర్భంలో చాలా కేసుల్లో పారిపోయే వాహనాలను గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. శ్రీరంగాపూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు పోలీసుశాఖ తీసుకుంటున్న చర్యలకు సహకరిస్తూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చూడాలని కోరారు. శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించి చైత న్యం చేయడం ద్వారా ప్రజలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలను ఎస్పీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సిఐ, రాంబాబు, శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ, స్నేహ ఫౌండేషన్, రామేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు, రైస్ మిల్ ఓనర్స్ వెంకటేశ్వర్‌రెడ్డి, భాను ప్రకాష్‌రెడ్డి, ప్రభాకర్ , నారాయణ వివిధ పార్టీల నాయకులు శ్రీహరి రాజు, మహిరుద్దీన్, మాజీ ఎంపీటీసీ ఎల్లస్వామి, రామేశ్వర్‌రెడ్డి, రాముడు, గంగాధర్, రాధాకృష్ణ, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

కంప్యూటర్లు అందజేత

నవతెలంగాణ -వనపర్తి రూరల్

జిల్లాలోని పోలీస్ స్టేషన్లకు మంజూరైన కంప్యూటర్లను సోమవారం ఎస్పీ రావుల గిరిధర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి, జిల్లాలోని అన్ని జిల్లా, మండల, గ్రామాల వివరాలతో పాటు నేర సంబంధితమైన విషయాలు భద్రపరచడానికి సులభంగా తెలుసుకోవడానికి కంప్యూటర్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బి డీఎస్పీ ఇన్చార్జ్ అదనపు ఎస్పీ ఉమామహేశ్వరరావు, వనపర్తి సిఐ కృష్ణ, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై శివకుమార్, స్టోర్ సిబ్బంది సుదర్శన్, భరత్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు



వీపనగండ్లలో నివాళులర్పిస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు



మదనాపురంలో జీపీ కార్మికుల నివాళి



వనపర్తిలో ఎస్ఎఫ్ఐడబ్ల్యూ నాయకుల నివాళి

నవతెలంగాణ- వనపర్తి

భారత ప్రజాతంత్ర యువజన సమైక్య(డివైఎఫ్ఐ) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సావిత్రి భాయి పూలే వర్ధంతి నిర్వహిం చారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ సంఘసంస్కర్త, దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలని అన్నారు. సంఘసంస్కర్త అయిన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో విద్యనభ్యసించి దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా పనిచేశారన్నారు. సంఘసంస్కర్తలు జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే మనువాదాన్ని, బ్రాహ్మణవాదాన్ని తిరస్కరించగా, బిజెపి ప్రభుత్వం అదే మన ధర్మ సిద్ధాంతాన్ని భారత దేశంలో అమలు చేయాలని తీవ్రంగా ప్రయత్నిస్తోందన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా బిజెపి కుట్రను తిప్పికొట్టేందుకు ప్రజలు, అభ్యుదయ వాదులు, మహిళా లోకం ప్రతిన పూనాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కొడిగంటి రాజశేఖర్, బంకల రమేష్, బంకల నరసింహ, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో

పట్టణంలోని శ్వేతా నగర్ సీపీఐ కార్యాలయంలో ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎఫ్ఐడబ్ల్యు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ కళావతమ్మ, సీపీఐ పట్టణ కార్యదర్శి రమేష్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎనఎఫ్ఐ డబ్ల్యూ పట్టణ కో-కన్వీనర్ శిరీష, శ్రీదేవి, జ్యోతి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్, సిపిఐ నాయకులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల మండలంలో..

వీపనగండ్ల: డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తిలో ఘనంగా సావిత్రి బాయి పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రప టానికి డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే మహిళల అక్షరాస్యత కోసం మొదటిసారి చదువు నేర్చుకుని విద్య బోధించడం జరిగిందన్నారు. మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయడం జరి గిందన్నారు. సావిత్రి బాయి పూలే ఆశయ సాధన కోసం, ఆమె జీవితాన్ని తీసుకుని యువతీ , యువకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు నరసింహ, రమేష్, కురుమయ్య ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

మదనపురం మండలంలో...

మదనపురం: అణగారిన వర్గాల అభ్యున్నతికి సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేశారని మున్సిపల్ కార్మికులు అన్నారు. సోమవారం ఆమె వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు కృపయ్య పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ హాజరై మాట్లాడుతూ ఆడపిల్ల చదువు కోసం నిరంతరం పోరాడిన మహిళ చైతన్య మూర్తి అని కొనియాడారు. సమాజంలో అనేక విధానాలను రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి అని అన్నారు. మహిళలకు చదువును అందించాలని ఓపికతో నిరంతరం కృషి చేశారన్నారు.ఎంతో మందికి చదువును అందించి ఆదర్శంగా నిలిచిన ఆమె సేవలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వెంకటయ్య, శివ, శ్రీను, ఎర్ర రాజు, నోవేలు, కొండన్న, పెద్దరాజు,బుచ్చన్న,సుశీల, శిరీష ,సుగుణమ్మ, పద్మ, నయోమి తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ, పల్లె ప్రకృతి వనం పరిశీలన

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని గుంటుపల్లి గ్రామంలో సోమవారం గ్రామంలో నర్సరీ సిగ్రిగేషన్ షెడ్డు పల్లె ప్రకృతి వనాన్ని మండల అభివృద్ధి అధికారి శ్రీపాద, ఎంపీ ఓ శ్రీరామ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గుంటుపల్లి గ్రామంలో, నర్సరీ పరిశీలనలో భాగంగా వచ్చే వర్షాకాలంనకు సరిపడా మొక్కలు పెంచి విత్తనాలు అన్ని మొలకెత్తే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పల్లె ప్రకృతి వనం నిర్వహణ వాటిలో చెట్లు ఎండిపోకుండా ప్రతి వారము నీళ్ల పట్టాలని పంచాయతీ కార్యదర్శి మరియు ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించడం జరిగినది, తడి పొడి చెత్త నిర్వహణ కొరకు సిగ్రిగేషన్ షెడ్డులో తడి చెత్త పొడి చెత్తను ఏర్పాటు చేసి కంపోస్టు ఎరువులు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి, పారిశుద్ధ్య కార్మికులకు ఆదేశించారు. ప్రస్తుత ఎండాకాలంలో ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా జరిపించాలని వాటర్ మెన్ మరియు లైన్మెన్ లకు సూచించారు. ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలన్నారు.

జాతీయ స్థాయి లింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి ఎయిమ్స్ ఒలంపియాడ్ లో స్కూల్ జోన్ లెవెల్‌లో ప్రతిభ కనబర్చి అవార్డులు అందుకున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి తెలిపారు. జాతీయ స్థాయిలో జ్ఞాపికా రెడ్డి, నిహల్, చందన, మనోహర్ గౌడ్, ఎం పవన్ కుమార్ అనే విద్యార్థులు, స్కూల్ జోన్ స్థాయిలో వివిధ తరగతులకు చెందిన 20 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారన్నారు. వీరికి హైదరాబాద్ రవీంద్ర భారతిలో అవార్డులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన సలహాదారులు ఎం. వెంకటయ్య, ఉపాధ్యాయులు వి.నరేష్ చారి, ఎంఏ అక్రమ్, ఉమేష్, ప్రియాంక పాల్గొని విద్యార్థులను అభినందించినట్లు తెలిపారు.

పాలకులు మారుతున్నా అభివృద్ధి శూన్యం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జబ్బార్



సమస్యలు తెలుసుకుంటున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ-పాన్‌గల్

పాలకులు మారుతున్న గ్రామాల అభివృద్ధి చెందడం లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ.జబ్బార్ అన్నారు. మండల పరిధిలోని రేమద్దుల గ్రామంలో సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి ఒకటి నుండి 30 తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సర్వే చేయనున్నట్లు తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్లు డ్రైనేజీ సరిగా లేక ప్రజలు అనారోగ్య పాలవుతున్నారన్నారు. బీటీ రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయని ఒకటో వార్డులో ప్రమాదకరంగా కోనేరు బాయి ఉందని దీంతో పిల్లలు, వృద్ధులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. అధికారులు స్పందించి బావిని పూడ్చాలని డిమాండ్ చేశారు. గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఇండ్ల మధ్యలో ఉందని దానిని ఊరు బయటకు మార్చాలన్నారు. గ్రామంలోని బీటీ, సీసీ రోడ్ల సమస్యలు పరిష్కరించాలని మంత్రి జూపల్లి కృష్ణారావుకు విన్నవించినా వాటి పురోగతి లేదన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన విధానాలనే కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడ్తమని హెచ్చరించార. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గుంటి వెంకటయ్య, భగత్, ఎం.వెంకటయ్య, ఎండి.ఖాజా, భాస్కర్, ఆర్.నిరంజన్, కే.వెంకటయ్య, శేఖరయ్య, బాలకృష్ణ, రాములు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి మల్లేష్, ఆది



వినతి పత్రమిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులను కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. మల్లేష్, ఎం.ఆది డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసే విధంగా అసెంబ్లీలో లేవనెత్తాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఏ శ్రీనివాసులుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత వి ద్య సంక్షోభంలో ఉందన్నారు. గత 6 సంవత్సరాలుగా ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉంచడం వల్ల పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచినా కానీ పెంచిన మెస్ చార్జీలు అమలుకు నో చుకోని పరిస్థితి ఉందన్నారు. వనపర్తి జిల్లాలో అనేక ప్రభుత్వ వసతి గృహాలకు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాటికి సొంత భవనాలు, రేవల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని వనపర్తి నియోజకవర్గంలో విద్యార్థులు ఎదు ర్కొంటున్న సమస్యల మీద అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావించాలని విజ్ఞప్తి చేశా రు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్, ఆంజ నేయులు ,మోహన్,రాజ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆస్పత్రి తనిఖీ

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ దగ్గర గల సుధా నర్సింగ్ హోంను సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఝాన్సీ తనిఖీ చేశారు. నిబంధనల ప్రకారం నోటీసు బోర్డు, అల్ట్రా సౌండ్ యంత్రాలు రికార్డుల నిర్వహణ, ఎంట్రీలు, స్కాన్ నివేదిక, పేషెంట్ యొక్క అనుమతి పత్రాలను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటే శాశ్వతంగా రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీ, డాక్టర్ మంజుల, డిడిఎం వెంకట్, రవికుమార్, యశోద తదితరులు ఉన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాల తనిఖీ

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల, వికాస్ జూని యర్ కళాశాలలోని ఇంటర్ పరీక్షా కేంద్రాలను సోమవారం జిల్లా ఇంటర్ విద్యాధికారి ఏ.అంజయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. వికాస్ జూనియర్ కళాశాలలో సెకండియర్ ఇంగ్లీష్ పరీక్షకు 150 మంది హాజరు కాగా, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 348 గాను 335 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ప్రభుత్వ కళాశాల ఎం.భాగ్యవర్ధన్ రెడ్డి, వికాస్ జూనియర్ కళాశాల శాంతి రెడ్డి మరియు కొత్తకోట కస్టోడియన్ టీజే విశ్వేశ్వర్ తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూరు

అమరచింత మండల పరిధి లోని నాగల్ కడుమూరు గ్రామంలో సోమవారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్ గ్రామ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, శివ, రంజిత్ రెడ్డి, చెన్నారెడ్డి ,రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | మార్చి 11, 2025 | www.navatelangana.com

కిసాన్ మేళా ప్రారంభం



నవతెలంగాణ నాగర్‌కర్నూల్ డెస్క్

ధునిక వ్యవసాయ అవగాహన, నమూనా ప్రదర్శనతో రైతులకు నూతన మార్గదర్శకం - ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి.మండలం పాలెం వ్యవసాయ పరిశో ధన కేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో, వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొన్న రైతులకు శాస్త్రవేత్తల సమక్షంలో ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి కిసాన్ మేళాను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కార్యక్ర మంలో యాసంగి, వేరుశనగ, వరి మరియు మొక్కజొన్న పంటలపై అవగా హన కార్యక్రమాలు, వివిధ వ్యవసాయ అంశాలపై నమూనాల ప్రదర్శ నలు, ఆధునిక వ్యవసాయ యంత్రాల డెమో ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ అవగాహన కార్యక్ర మాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవ తెలంగాణ - వెల్దండ

మండల పరిధిలోని పెద్దాపురం గ్రామానికి చెందిన పోలే చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి ఓదార్చారు. అనంతరం కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ సమకూర్చిన రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికే రామస్వామి,చంద్రయ్య భార్య గోపమ్మకు అందజేశారు. పోలే రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మించాలని వినతి..

నవ తెలంగాణ - వెల్దండ

వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామంలో మురికి నీటి సమస్య పరిష్కారానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం నిర్మాణం చేపట్టాలని చెదురుపల్లి గ్రామ బీ ఆర్ ఎస్ నాయకులు పోలే అశోక్ సోమవారం ఎం పి డి ఓ సత్యపాలరెడ్డి, ఉప తహసిల్దార్ కిరణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలని వినతి లో కోరారు. అధికారులు స్పందించి ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు. మురుగు కాలువల నిర్మాణం సక్రమంగా లేకపోవడంతో గ్రామంలో దోమలు ఎక్కువై గ్రామ ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని పేర్కొన్నారు .కార్యక్రమంలో పాల లక్ష్మణ్ ఉన్నారు .

తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ యూనియన్ ఎన్నిక

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ నగర్ కర్నూలు జిల్లా నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కల్వకుర్తి పట్టణంలో జరిగిన సమావేశంలో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా బృంగి శ్రీనివాసులు,ఉపాధ్యక్షునిగా బచ్చలి బంగారయ్య, ప్రధాన కార్యదర్శిగా సోమ్లా నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కాసోజు రమేష్ చారి, సంయుక్త కార్యదర్శి భీమ్లా, గోపాల్, అసిస్టెంట్ కార్యదర్శిగా మహమ్మద్ ఖలీల్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగాగంట శ్రీశైలం, ఇస్లావత్ బాల్ సింగ్, కోశాధికారిగా మల్లేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి ఎఫ్ ఎల్ ఎన్ స్టడీ సర్వే పరిశీలన..

నవతెలంగాణ - వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని మర్రి గుంత తండా , గొలోనిపల్లి , రాఘయిపల్లి , తుంకిబండ తండా ప్రాథమిక పాఠశాలలలో, చౌదర్పల్లి ప్రాథమి కోన్నత పాఠశాలలో రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి ఆధ్వర్యంలో రెండవ తరగతి విద్యార్థుల ఎఫ్ ఎల్ ఎన్ స్టడీ షాంపిల్ సర్వేను వెల్దండ మండల విద్యాధికారి చంద్రుడు సోమవారం పరిశీలించారు. అలాగే పాఠశాల రికార్డులతో ,ఉపాధ్యాయుల,విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు.

మహనీయుల చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి.

తిమ్మాజిపేట : మహనీయుల చరిత్రను ఆదర్శంగా తీసుకోని జ్ఞాన సమాజాన్ని నిర్మించా లని బహుజన నాయకులు జోగు ప్రదీప్ అన్నారు. సోమవారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో నాగర్ కర్నూలు జిల్లా స్వేరోస్ జాయింట్ సెక్రెటరీ మీదుంటి సురేందర్ ఆధ్వర్యంలో భీమ్ దీక్ష కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బహుజన నాయకులు జోగు ప్రదీప్ మాట్లాడుతూ మహనీయుల కృషి ఫలితంగానే సమాజంలో పేద వర్గాలకు సమానత్వం లభించిందని, ప్రతి ఒక్కరూ మహనీయుల జీవిత చరిత్రను ఆదర్శంగా జ్ఞాన సమాజాన్ని నిర్మించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ సంపత్ కుమార్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు పాదాల రాము, కొత్త వెంకటేష్, అబ్బసాల్లి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

48 గంటల ధర్నాలు జయప్రదం చేద్దాం

కొల్లాపూర్ : ఈనెల 17, 18 తేదీల్లో జరిగే 48 గంటల ధర్నాను జయప్రదం చేద్దామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులుడి ఈశ్వర్ సోమవారం అంగన్వాడీల సమస్యల పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17 18న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే 48 గంటల ధర్నా జయప్రదం కోసం సిఐటియు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి వెంకటరమణమ్మ కు అంగన్వాడీలతో కలిసి వినతి పత్రం ఇచ్చారు.కార్యక్రమంలో అంగన్వాడీ నాయకురాలు ఉసేనమ్మ, ఈశ్వరమ్మ, పుష్పలత, శ్రీలత, భాగ్యలక్ష్మి, భారతి, పాల్గొన్నారు.

విప్లవ వీరవనిత చిట్యాల చాకలి ఐలమ్మ

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

సీపీఐ ఆధ్వర్యంలో కొల్లాపూర్ మండల కేంద్రంలో చిట్యాల ఐలమ్మ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో చిట్యాల చాకలి ఐలమ్మ కీలక పాత్ర పోషించడం జరిగిందని అన్నారు. పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనిక మన తెలంగాణ వీర వనిత చిట్యాల చాకలి ఐలమ్మ అని కొనియాడారు.కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్, సిపిఐ మొల్ల చింతపల్లి శాఖ కార్యదర్శి జంగం శివుడు, చాకలి సాయికుమార్, గోవిందు, రాముడు, నిరంజన్ పాల్గొన్నారు.

కల్వకుర్తి లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి 200 కోట్లు మంజూరు.

నవతెలంగాణ - కల్వకుర్తి టౌన్

నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తరంలో జారీ చేసింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ లకి 11 వేల కోట్లు మంజూరు చేస్తూ. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలో 55 నియోజకవర్గాల్లో ఒక్క యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి 200 కోట్లు చొప్పున నిధులు కేటాయిస్తూ దానిలో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గాన్ని కూడా మొదటి దశలో ఎంపిక చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం లో పర్యటించిన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఇక్కడ పాఠశాల ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరు చేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ లు కార్పొరేట్ స్కూల్ లకి ధీటుగా విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలు అందించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు,క్రీడలు, సాంకేతికత విద్యా ,కంప్యూటర్ ,సైన్స్ అండ్ టెక్నాలజీ తదితర శిక్షణ కోర్సులను ఈ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా అందించనున్నారు.సొంత జిల్లా అభివృద్ధి పై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు.

-ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు చేయడం పట్ల హర్షం

కల్వకుర్తి ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ గౌడ్ ఒక ప్రక్రంలో తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కృషి వల్ల 200 కోట్లు మంజూరు అయ్యాయని ఆయన గుర్తు చేశారు.

ఉరేసుకొని విద్యార్థి మృతి ..

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని గుండాల అంబరామా లింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల జాతరకు తీసుకెళ్లలేదని మనస్థాపంతో ఓ విద్యార్థి అమ్మమ్మ ఇంటిలో ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వెల్దండ ఎస్సై కురుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం శనగల గట్టు తండాకు చెందిన రాత్లావత్ దేన్య కుమారుడు రాత్లావత్ రిషి(9) అనే విద్యార్థి వెల్దండ మండలం అల్లం తోటబాయి అమ్మమ్మ తాత పంతు , గన్నీ వద్ద ఉంటూ 2 వ తరగతి చదువుతున్నాడు. గత వారం రోజులుగా జరుగుతున్న గుండాల జాతర కు తీసుకువెళ్లాలని అమ్మమ్మ తాతాలను అడిగాడు. జాతరకు తీసుకెళ్తానంటూ తీసుకు వెళ్లలేరని మనస్థాపానికి గురైన రిషి అనే విద్యార్థి అమ్మమ్మ ఇంటిలో శనివారం మధ్యాహ్నం 1 గంట సమయంలో ఇంట్లోకి వెళ్లి ఉరి వేసుకున్నట్లు తెలిపారు. అమ్మమ్మ ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందాడని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జాతీయ రహదారిపై పాడి రైతుల ధర్నా, రాస్తారోకో..

- విజయ డైయిరీ పెండింగ్ బిల్లులు చెల్లించాలని, లీటరు ధర తగించొద్దని నిరసన..

నవ తెలంగాణ - వెల్దండ



విజయ డైయిరీలో పలు పోసి రైతుల పెండింగ్ వెంటనే విడుదల చేయాలని ,పాల లీటర్ ధర తగ్గించొద్దని డిమాండ్ చేస్తూ సోమవారం వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామ రైతులు శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై ధర్నా , రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై రైతు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాడి రైతులను మోసం చేయకుండా నిర్ణీత సమయంలోగా పాల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. నాణ్యత పేరిట రైతుల పాల రేట్లు తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని సరైన రేట్లు అందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. పాల బిల్లులు సరైన టైం లో రాక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి : సీపీఐ(ఎం)





నవతెలంగాణ - బల్మూరు

గ్రామాలలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇంటింటి సమస్యలను తెలుసుకునే పర్యటన చేస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్య నాయక్ లిపారు. సోమవారం మండల కేంద్రంలోని 10, 11, 12 వార్డులలో తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నామని తెలిపారు. కాలనీలలో ఎక్కడి సమస్యలు అక్కడనే ఉన్నాయని కాలనీలలో సీసీ రోడ్లు లేదని, మురికి కాలువలు అపరిశుభ్రంగా ఉన్నాయని, ఇల్లు లేని నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని, భూమి సమస్యలు, పెన్షన్ రాణి అర్హులైన వారి సమస్యలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రానివారు, నేటికీ రేషన్ కార్డులు రానివారు ఉన్నారని అన్నారు. గ్రామంలో తిరుగుతున్న సమయంలో ప్రజలు అనేక సమస్యలను తమ దృష్టికి తెచ్చారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్నా ప్రజా సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. కాలనీలలో ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులు సర్వే నిర్వహించి అర్హులైన వారిని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శంకర్ నాయక్ మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు ఎండీ లాల్ మమ్మద్, బాబర్, ఆంజనేయులు, బాలిశ్వరయ్య, మధు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

వంగూరు : వంగూరు మండలంలోని జాజాల గ్రామంలో ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రెండు రోజులుగా సర్వే నిర్వహించారు. . ఈ సర్వే సందర్భంగా సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పి అశోక్ మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను వెలికి తీశామన్నారు. ముఖ్యంగా రేషన్ కార్డ్స్ పెన్షన్లు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రుణమాఫీ, మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం నేటికి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని మా సర్వే దృష్టికి గ్రామ ప్రజలు తీసుకొచ్చారు. ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులు కనిపించాలని, 200 దినాలు, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని,జాజాల గ్రామం నుండి వంగూరు మండల కేంద్రం వరకు బస్సు సౌకర్యం లేక జాజాల నుండి కల్వకుర్తి కి వచ్చి వంగూరు మండలానికి రావాల్సి ఉంటుందన్నారు. ఈ రకంగా తమ పనుల రిత్యా మండలానికి రావడానికి గ్రామ ప్రజలు నానా ఇబ్బందులు గురవుతున్నా పట్టించుకోవడం లేదు. పలుసార్లు ప్రజాప్రతినిధులకు అధికారులకు బస్సు సౌకర్యం గురించి మా గోడును వినిపించిన జాజాల గ్రామంపై జాలి లేదు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వారికే ఇవ్వాలని దీంట్లో ఎలాంటి రాజకీయ జోక్యం చేసుకోకుండా పేదవారికి ఇవ్వాలని , చాలామంది రేషన్ కార్డు లేక సంక్షేమ పథకాలకు,తమ పిల్లలు చదువులకు దూరమవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రేషన్ కార్డ్స్ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుచున్నాము లేనియెడల జాజాల నుండి వంగూరు మండల కేంద్రం వరకు పాదయాత్ర చేపట్టి తహసీల్దార్ కార్యాలయాన్ని ఈనెల 20వ తేదీ న ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ నాయకులు,జంగయ్య, రోడ్డ శీను, వాడాల లక్ష్మయ్య, పులిజాల శ్రీను,సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిపులిజాల అశోక్ పార్టీ సభ్యులు బి. జంగయ్య బీరయ్య లక్ష్మయ్య పరశు రాములు శీను శ్రీనివాసులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇండ్ల స్థలాలను పంచాలి. : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

పేదలందరికీ ఇళ్ల స్థలాలు పంచాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెంట్లవెల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్ జయసింహ కి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు ఈశ్వర్ మాట్లాడుతూ గతంలో 20 సంవత్సరాల క్రితం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఉద్దేశంతో సర్వే నెంబర్ 22, 27 లో 14 ఎకరాల 39 గంటల భూమిని కొనుగోలు చేసింది. ఆ భూమిని పేదలకు పాలకవర్గాలు పంచక పోవడంతో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలోఆ భూమిని గుర్తించి, పేదలందరి సమీకరించి ఆ స్థలం లో గుడిసెలు వేసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహి ంచడం జరిగిందన్నారు. పెంట్లవెల్లి మండల కేంద్రంలో చాలామంది నిరుపేదలు ఇల్లు లేక కిరాయి ఇండ్లలో నివసి స్తున్నారని, ఒకే ఇంట్లో నాలుగు ఐదు కుటుంబాలు నివసిస్తూ దుర్భరమైన జీవనం కొనసాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ స్పందించి వెంటనే పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జటప్రోలు గ్రామంలో ఉన్న 177 సర్వే నెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారి ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. మండల నాయకులు హనుమంతు, శ్రీనివాసులు, కుర్మయ్య, తిమ్మ స్వామి, గోవిందమ్మ, పెంటయ్య, ఓంకార్ అమ్మ, లక్ష్మి ఖాదర్ బి, వెంకటస్వామి, అలివేల పాల్గొన్నారు.

గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలి.

నవతెలంగాణ- కొల్లాపూర్

కొల్లాపూర్ బస్ డిపో పక్కన కాలి జాగాలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలి. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బూర్గం శివవర్మ సోమవారం కొల్లాపూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బి శివవర్మమాట్లాడుతూ కొల్లాపూర్ మండల పరిధిలోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు తక్షణమే మంజూరు చేయాలని వారు అన్నారు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తామని చెప్పి పేద ప్రజలను మోసం చేస్తూ మండలంలో ఒక ఊరిని పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకోవడం దుర్మార్గమైన చర్యని వారన్నారు మండలంలో ఒక ఊరిని ఎంచుకోవడం వల్ల మిగతా ఊరిలో ఉన్న పేదలందరూ గుడిసెలోనే ఉండాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందన్నారు కావున తక్షణమే ప్రతి ఊరిలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా కొల్లాపూర్ పట్టణ ప్రాంతంలో బస్ డిపో పక్కన ఖాళీగా ఉన్న స్థలాలలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ వెంటనే పట్టాలు ఇవ్వాలని అదేవిధంగా వారికి ఇందిర మైండ్లు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు లేనియెడల మండలంలో ఉన్న పేదలందరినీ ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి ఎండి సలీం నాయకులు వెంకటస్వామి, నరసింహ ఎల్లయ్య, శీను, సమ్మయ్లా ,నాగశేషి పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లుల కోసం కదం తొక్కిన పాడి రైతులు...!

- పలు గ్రామాలలో ధర్నాలు, రాస్తారోకోలు
- రైతు సంఘం ఆధ్వర్యంలో ..

నవతెలంగాణ - కల్వకుర్తి



పెండింగులో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతూ కల్వకుర్తి డివిజన్ పరిధిలోని పలు గ్రామాలలో పాడి రైతులు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. విజయ డైరీ ఆవు పాల ధరలను తగ్గించాలని చూస్తే సహించేది లేదని వాడి రైతులు హెచ్చరించారు. ఆధ్వర్యంలో పాల ధరలు తగ్గించొద్దు రైతుల ముంచోద్దు అంటూ ధర్నాలు ,నిరసనలు, రాస్తారోకోలు నిర్వహించారు. మార్చాల గ్రామంలో జరిగిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మనకోసం కిషోర్ పాల్గొని ప్రసంగించారు. గతంలో ఇస్తామన్నా 50 కోట్లు, రెండు బిల్లుల సంగతి తీర్చాలని, వెంటనే వాటిని వేయాలని, ఇకముందు 15 రోజులకు ఒకసారి కచ్చితంగా బిల్లులు పడే విధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఈరోజు రాత్రి మరి 15 గ్రామాల్లో కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేశారు. విజయ డైరీ వాళ్ల మార్కెటింగ్ సరైన దృష్టి పెట్టి విజయ డైరీ ప్రొడక్ట్స్ ని అమ్మితే ఇంకా పాల ధరలు పెంచొచ్చని, కానీ ఆ విధంగా చేయకుండా తగ్గిస్తామని తెలియజేయడం సిగ్గుచేటని వివిధ గ్రామాల్లో పాల రైతులు తమ నిరసన చేశామన్నారు.ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం మార్చాలా, రాచాలపల్లి, పెద్దా పూర్,, యంగం పల్లి, ఇప్పపాడు, గుండ్లగుంటపల్లి, ఊరు కొండపేట, కురుమిద్ద, బొమ్మ రాశి పల్లి, వెంకటా పూర్, మాదారం, జంగారెడ్డిపల్లి, తిమ్మరాజు పల్లి, నర్సంపల్లి, జీడిపల్లి, తదితర గ్రామాలల్లో ఈ ధర్నాలు, నిరసన కార్యక్రమాలు జరిగాయని తెలియజేశారు.

17వ వార్డు సమస్యలు పరిష్కరించాలి

- రిలే నిరాహార దీక్షలు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్

నవ తెలంగాణ - మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి



నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు కాలనీ సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వి, పర్వతాలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు సోమవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కాలనీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు సమస్యల వలయంగా మారిందని ఆయన అన్నారు శ్రీపురం రోడ్డు నుండి కాలనీలోకి వెళ్లే దారిని ఒక ప్రైవేటు వ్యక్తి అడ్డగోడ కట్టి దారి లేకుండా చేసిన దుస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు నాగర్ కర్నూల్ నడిబొడ్డున ఉన్న బీసీ కాలనీకి కనీస వసతులు సిసి రోడ్లు భగీరథ నీళ్లు కరెంటు స్తంభాలు వీధిలైట్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్సీ సమస్య పైన తక్షణమే స్పందించి బిసి కాలనీ సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు కార్యక్రమంలోఐద్వా జిల్లా కార్యదర్శి కే గీత సీపీఐ(ఎం) మాజీ ఎంపీటీసీ యాదయ్య,జిల్లా నాయకులు గుంపల్లి అశోక్ మండల కార్యదర్శి రామయ్య, బీసీ కాలనీ పరిరక్షణ కమిటీ కన్వీనర్ రమేష్ కోకన్వీనర్ అంబేద్కర్ ,బీఎస్పీ జిల్లా ఇన్చార్జ్ పృథ్వీరాజ్ అసెంబ్లీ ఇన్చార్జి కళ్యాణ్ బిజెపి నాయకులు వెంకటేష్ ప్రదీప్ దీక్షలో కూర్చున్నవారు అమృతమ్మ బాలు మధు వెంకటయ్య అరుణ ఈశ్వరమ్మ హేమలత బంగారయ్య భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ రంగులకు రూ.1 లక్ష విరాళం..

వెల్దండ : మండల పరిధిలోని రాచూర్ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం , శివాలయాలకు రంగులు వేయ డానికి సోమవారం కాంగ్రెస్ యువ నాయకులు మూడవత్ హరికిషన్ నాయక్ రూ.1,00116 వేల రూపాయ లను విరాళంగా ఆలయ నిర్వహ కులకు, గ్రామస్తులకు అందజేశారు.

పెండింగ్ స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ

- అచ్చంపేట డివిజన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్



భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) అచ్చంపేట డివిజన్ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ డివిజన్ అధ్యక్షులుగా సాయి, కార్యదర్శిగా ప్రవీణ్, ఉపాధ్యక్షు రాజు, సహాయ కార్యదర్శిగా ఆంజనేయులు, కో ఆప్షన్ నెంబర్ గా మల్లేశ్వరి, విజయ్, సహకార దర్శిగా వంశీ, కమిటీ సభ్యులుగా రాజేష్, తరుణ్, అఖిల్, ఉదయ్, మల్లేష్, అనిల్, 25 మందితో సభ్యులతో డివిజన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అహర్నిశలు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందన్నారు. పెండింగ్ స్కాలర్షిప్స్ లు, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేరని తక్షణమే విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పెండింగ్ స్కాలర్షిప్ లేక సతమవుతమవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కొత్త కార్యచరణాలు తీసుకొని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటాలకు సిద్ధమవుతామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అచ్చంపేట డివిజన్ నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నల్లమలలో మంటలు

- గత 15 రోజులు నుంచి నల్లమల కొల్లాపూర్ రేంజ్ అటవీ ప్రాంతంలో చెలరేగుతున్న మంటలు.
- బ్లోయర్లతో పంటలను అరుపుతున్న ఫైర్ సిబ్బంది



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

కొల్లాపూర్ అటవీ శాఖ రేంజ్ పరిధిలోని నల్లమల ప్రాంతం మొల్ల చింతలపల్లి, అమరగిరి ప్రాంతాలలో గత 15 రోజుల నుంచి మంటలు చెలరేగుతున్నాయి కాగా అటవీ సిబ్బంది, ఫైర్ సిబ్బంది చెలరేగుతున్న మంటలను ఆర్పడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు.ఈ సందర్భంగా కొల్లాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కే చంద్రశేఖర్ మాట్లాడుతూ అడవిలో మంటలు చాలా తీవ్రతరంగా వ్యాపిస్తున్నాయని పంటలను అదుపు చేయడానికి అటవీ సిబ్బందితోపాటు ఫైర్ సిబ్బంది కూడా తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు. అదేవిధంగా అనుమతి లేకుండా ఎవరు కూడా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అడవిలోకి వెళ్లకూడదని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

ఉమామహేశ్వరం హుండీ ఆదాయం 11 లక్షల 36వేలు.

నవతెలంగాణ - అచ్చంపేట

శ్రీశైలం ఉత్తర ద్వారంగా పేరుగాంచిన మండల పరిధిలోని ఉమామహేశ్వరం దేవస్థానంలో సోమవారం 4 నెలల 20 రోజుల కు సంబంధించిన హుండి ని దేవాదాయ శాఖ పర్యవేక్షణలో లెక్కించారు. మొత్తం 11,36,599 (పదకొండు లక్షల ముప్పై ఆరు వేల ఐదు వందల తొంబై తొమ్మిది రూపాయలు)వచ్చినట్లు చైర్మన్ బీరం మాధవరెడ్డి, ఈవో శ్రీనివాసరావు లు వెల్లడించారు. ఎస్బిఐ బ్యాంకు ఖాతాలో జమ చేశారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా ఇన్స్పెక్టర్ రామేశ్వరమ్మ, ఎస్సై ఇందిర, పాలకమండలి సభ్యులు పవన్, వెంకటయ్య, దశరదం, మాత్య, వినోద్, తిరుపతయ్య, ఆలయ సిబ్బంది,రామకృష్ణ, సతీష్, జంగయ్య ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న గుండాల బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ - వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని గుండాల శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సోమ వారం సైతం కొనసాగాయి. శివరాత్రి పర్వదినం పురస్కరి ంచుకొని ప్రారంభ మైన బ్రహ్మోత్సవాల లో భాగంగా ఆలయ ఆవరణలో పలువు రు మండల భక్తులు సత్య నారాయణ స్వామి వ్రతాలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండలంలోని అప్పాజిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన వాల్మీకి మహర్షి ఆలయం ఆవరణంలో గత మూడు రోజులుగా యజ్ఞాలు హెూమాలు నిర్వహి స్తున్నారు. సోమవారం ధ్వజస్తంభం విగ్రహ ప్రతిష్ట నిర్వహి ంచారు. ఈ కార్యక్ర మానికి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచికుల్లా రాజేష్ రెడ్డి హాజరయ్యారు. అనం తరం గ్రామంలో నూత నంగా నిర్మిం చిన సీసీ రోడ్ల ను ప్రారం భించారు. ఈ కార్యక్ర మంలో పార్టీ మం డల అధ్యక్షులు వెంకట రామిరెడ్డి నాయకులు వివేక్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ముబారక్, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతమ్మ, రమేష్, యశ్వంత్, జల్లి వెంకటయ్య తదితరులు ఉన్నారు.

సంతకాల సేకరణ..



నవ తెలంగాణ - నారాయణపేట

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డీ) జిల్లా అధ్యక్షురాలు రాధమ్మ, ప్రధాన కార్యదర్శి కె. కాశప్ప ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర సోమవారం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థలలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేలా చట్టం చేసేందుకు దశలవారీగా ఉద్యమం చేపడతామని అన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపాలిటీలలో, కార్పొరేషన్లలో వికలాంగులకు నామినేటెడ్ చేసేలా చట్టం చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. మార్చి 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంతకాల సేకరణలో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రం నుంచి ప్రారంభించినట్లు వారు తెలిపారు. సంతకాల సేకరణలో ప్రతి ఒక్కరూ విధిగా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్పీఆర్డీ జిల్లా కోశాధికారి బాబు, ఉపాధ్యక్షులు మల్లేష్, పెంటయ్య, సహాయ కార్యదర్శి బాల రాజ్ బసవ రాజ్ రవి, కే రాములు, కొత్తపల్లి వెంకటయ్య కుమార్ బేగం మల్లేష్ బీరప్ప లక్ష్మణ్ శ్రీహరి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



నవతెలంగాణ - క్రిష్టా

పాఠశాల విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణను అలర్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలం కేంద్రంలో జ్ఞాన సంగమ ప్రైవేటు పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాల వార్షికోత్సవ సమరంభానికి వచ్చిన పీఠాధిపతులు, రాజకీయ నాయకులు విద్యావేత్తలతో దీపం వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జ్ఞాన సంగమ పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నామని తల్లి దండ్రులందరూ తమ పిల్లలను జ్ఞాన సంగమ పాఠశాలలో చేర్చి నాణ్యమైన విద్య మీ పిల్లలు అందేవిధంగా చూడాలన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని అన్నారు. విద్యార్థులు తల్లి దండ్రులు ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ క్రమశిక్షణగా విద్యా భ్యాసన చేయాలని అమ్మ ఒడి నుండి గుడి లాంటి బడి ద్వారానే విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని అన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను గమ నిస్తూ వారికి కావాల్సిన ప్రోత్సాహకం గురువులతో పాటు తల్లిదండ్రులు అంది స్తూ విద్యార్థులను ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇలా వార్షికోత్సవ వేడుకలు స్కూలు యాజ మాన్యం నిర్వహించడం వల్ల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధ లింగేశ్వర మహా స్వాములు, రాజకీయ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం



నవ తెలంగాణ - ఊట్కూర్

అందరి సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని స్థానిక మాజీ సర్పంచ్ తనయుడు కథలప్ప అన్నారు సోమవారం మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో 10 లక్షల నిధులతో సీసీరోడ్డు, డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు లక్ష్మణ్ శివప్ప వెంకటప్ప రాజు మల్లేష్, జమునప్ప అంజి తోపాటు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

పీజీ సెంటర్ ఉమెన్స్ హాస్టల్‌లో వైద్య శిబిరం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఉప్పేరు మెడికల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో పీజీ సెంటర్ గద్వాల మహిళల వసతి గృహంలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏంజెల్ ,మెడికల్ ఆఫీసర్స్ ఆర్‌బీఎస్‌కే డాక్టర్ శరణ్య, డాక్టర్ సమ్రీమ్ కౌసర్‌లు విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. వివిధ రకాల అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. ఆరోగ్యంగా ఉండడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొంతమంది బ్లడ్ శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెవ్వ వెంకట్ రెడ్డి హాస్టల్లో అమ్మాయిలు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలపై స్పందించి వైద్య సహాయం అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ బి.శ్వేత విజయలక్ష్మి ఏఎన్ఎం అగ్రహారం మహాలక్ష్మి, జయలక్ష్మి, కల్పన , ఆశా వర్కర్లు , అధ్యాపకులు అరవింద ,డా. గోపీనాథ్ రాథోడ్ , వి.గణేష్ , నమ్రత బోధనేతర సిబ్బంది , విద్యార్థినులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నవతెలంగాణ- ఇటిక్యాల

జోగుళాంబ గద్వాల్ ఎర్రవల్లి మండలం దువ్వాసి పల్లె గ్రామంలోని యూపీఎస్ పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంఈఓగా తరుణ్, హెడ్ మాస్టర్‌గా నిత్య రూపిని వ్యవహరించారు. జయంతి భార్గవ్ కిషోర్ , శ్రావణ్ సంధ్య తదితరులు బడిలో నెలకొన్న ఇబ్బందులపై వివరించారు పాఠశాలకు పీఈటీ లేదని, పాఠశాలకు స్వీపర్ పాఠశాలకు చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలకు సబ్జెక్టు టీచర్లను నియమించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయ భాస్కర్,ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 15 ఫిర్యాదులు



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ ప్రజావాణి హాలులో ప్రజావాణికి సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి 15 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ల కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్య లను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లోకల్ బాడి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవిన్యూ బెన్ శాలం, ట్రైని కలెక్టర్ గరిమ నరుల, ఆర్డీఓ రాంచందర్ నాయక్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలను మెరుగుపర్చాలి : కలెక్టర్

నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా ఆస్పత్రిలో వైద్య సేవలను మరింత మెరుగుపర్చాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. ఈ వేసవి కాలం ఎండలు తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, వైద్యశాఖ పరంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా జనరల్ ఆస్పత్రి (జీజీహెచ్) సమన్వయకర్తగా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ కిషన్ ఇటీవలే బాధ్యతలు చేపట్టడంతో సోమవారం కలెక్టర్ జిల్లా ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఆస్పత్రి సమన్వయకర్త డాక్టర్ రామ్ కిషన్, వైద్య నిపుణులు డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ మోహన్ తో జిల్లా ఆస్పత్రిలో వైద్య సేవలు, క్యాడర్ స్ట్రెంత్, బడ్జెట్ తదితర అంశాలపై కలెక్టర్ చర్చించారు. ఇక నుంచి మెడికల్ కళాశాల తో పాటు జిల్లా ఆస్పత్రి పర్య వేక్షణను చూసుకోవాలని ప్రిన్సిపాల్ రామ్ కిషన్ కు కలెక్టర్ సూచించారు. ఒక జూనియర్ అసిస్టెంట్, ఒక సీనియర్ అసిస్టెంట్ అవసరమని, ఎవరినైనా డిప్యూట్ చేయించాలని డాక్టర్ రామ్ కిషన్ ఈ సందర్భంగా కలెక్టర్ ను కోరారు. జిల్లా ఆసుపత్రి, చిన్న పిల్లల ఆసుపత్రిలో 20 మంది శానిటేషన్ వర్కర్లు పని చేస్తున్నారని, అదనంగా అవసరం అయితే తీసుకోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. శానిటేషన్ వర్కర్ల కు వేతనం ఎలా చెల్లిస్తారని కలెక్టర్ ప్రశ్నించగా, వారికి థర్డ్ పార్టీ ఏజెన్సీ ద్వారానే నేరుగా వారి ఖాతాల్లోనే వేతనాలు జమ అవుతాయని ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ కిషన్ తెలిపారు. ఆస్పత్రి భవనం ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు.

జిల్లా స్థాయి బహుళ సభ్య అప్రాప్రియేట్ అధారిటీ కమిటీ సమావేశం..





జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన సోమవారం జిల్లా స్థాయి బహుళ సభ్య అప్రాప్రియేట్ అధారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. గర్భస్థ పూర్వము మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేదం చట్టం 1994 అమలు పై సమావేశములో చర్చించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా కే.సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ పీసీపీఎన్డిటి చట్టం, గర్భస్థ లింగ నిర్ధారణపై వివరించి ప్రస్తు తం అనుమతి ఉన్న ఆస్పతుల వివరాలను తెలిపారు. జిల్లాలో కొత్తగా 5 స్కానింగ్ కేంద్రాల అనుమతికి దరఖాస్తు చేసుకోగా వాటిని పరిశీలించి పర్యవేక్షించి అనుమతి ఇవ్వడం జరిగినదని, ఒకటి ప్రభుత్వ, నాలుగు ప్రైవేట్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లింగ నిష్పత్తిపై అడుగుతూ జిల్లాలోని స్కానింగ్ సెంటర్ల పై పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పీ యోగేశ్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా పెడుతూ లింగ నిర్ధారణ తెలిపే కేంద్రాలపై పీసీపీఎన్డిటి యాక్ట్ 1994 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మొదటి, రెండు మాసాలలో జరిగే గర్భస్రావాల పై దృష్టి సారించాలని సూచించారు. డా. శైలజ, మాట్లాడుతూ పీసీపీఎన్డిటి చట్టం విధి విధానాలు, వ్యతిరేకించే వారిపై చట్టరీత్యా విధించే శిక్షలు జరిమానాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో క్రాంతి సఖి కేంద్రం, గోవిందరాజు ఎంపీహెచ్ఈఓ శ్రీనివాసులు , ఇన్‌చార్జీ డెమో, వసంత తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ స్వరూపిణి సావిత్రిబాయి పూలే

- దళిత సంఘాల నాయకులు



నవ తెలంగాణ - ఊట్కూర్

కుల మత బీదలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణీ సావిత్రిబాయి పూలే అని దళిత సంఘాల నాయకులు అన్నారు. సోమవారం డాక్టర్ అంబేద్కర్ బాబా సాహెబ్ యువజన సంఘం ఆధ్వ ర్యంలో మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర సావిత్రిబాయి పూలే 128 వర్ధంతి పురస్కరించుకుని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొక్కు శంకర్ స్థానిక, మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి , జోగిని వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ హాజమ్మ , సామాజిక కార్యకర్త నారాయణ, స్థానిక మాజీ ఉపసర్పంచ్ కొండన్ గోపాల్ అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి కొండన్ భరత్ దశరథ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య కుల మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. అని పేర్కొన్నారు ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణే లో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. కుల వ్యవస్థకు పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రుల అస్పృశ్యుల మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారన్నారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసిందన్నారు. సమాజంలోని కుల తత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బక్కి తిమ్మప్ప, మేము సైతం అధ్యక్షులు రాజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు యజ్ఞేశ్వర్ రెడ్డి, మహేష్, కోక్కు లింగం, మహిళలు. మౌనిక, వెన్నెల నందిని, దళిత ఉద్యమకారులు, దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ - మక్తల్

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి 128వ వర్ధంతి సంద ర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబే ద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ మహారాష్ట్రలోని సతార జిల్లా నైగాన్ గ్రామంలో పుట్టిన సావిత్రిబాయి పూలే తన భర్త మహాత్మ జ్యోతి బాపూలే ద్వారా విద్య నేర్చుకొని మొట్టమొదటిసారిగా 1848 లో బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి, చదువు చెప్పిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తి గడించిందన్నారు. దేశవ్యాప్తంగా 52 పాఠశాలలను నెలకొల్పి అన్నివర్గాల బాలికలకు చదువు చెప్పారన్నారు. ఈనాడు మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతు ఒడడానికి సావిత్రిబాయి పూలే చేసిన కృషియే ప్రధాన కారణమన్నారు.కుల వ్యవస్థకు, పురుషాధిపత్య ఆచారాలకు,కట్టుబాట్లు వ్యతిరేకంగా 1873 లో సత్యశోధక్ సమాజంను ఏర్పాటు చేసి,బాల్య వివాహాలను నిరోధించడం, వితంతు పునర్వివాహాలను జరిపించడం, సతీసాగమనం వంటి దురాచారాలను రూపుమాపేందుకు కృషి చేసిందన్నారు. 1877 ఆ ప్రాంతంలో ప్లేగు వంటి భయంకర వ్యాధులు వచ్చి ప్రజలు చనిపోతే వారికి చికిత్స చేయడానికి వెళుతున్న తన తల్లిని దత్తపుత్రుడు యశ్వంత్ కుమార్, అమ్మ వెళ్లవద్దు ... ఆ మహమ్మారి వ్యాధి నీకు వచ్చే అవకాశం ఉందన్నప్పుడు...ఆమె అంటరాని ప్రజలను ఎవరు ముట్టుకోరని అలాంటప్పుడు వారికి మనమే వైద్యం చేయడానికి వెళ్లాలని చెప్పి వారికి వైద్యం చేసిన మహనీయురాలు సావిత్రి బాయి అని అన్నారు. ఆ క్రమంలోనే ఆమెకు అదే ప్లేగు వ్యాధి సోకి చనిపోయిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, అధ్యక్షులు పోలప్ప, జ్యోతిరావు పూలే బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్,బీఎస్పీ అసెంబ్లీ ఇన్చార్జ్ పాలెం వెంకటయ్య కేఎన్పీఎస్ నాయకులు విజయ్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జీర్గల్ నాగేష్, రాకేష్,ఆర్టీఐ జిల్లా నాయకులు గొల్లపల్లి నారాయణ, కాంగ్రెస్ యువ నాయకులు పోర్ల నరసింహులు, బీహెచ్పిఎస్ ప్రధాన కార్యదర్శి కళ్యాణం రాజు, యాదగిరి జిల్లా అధ్యక్షులు మల్లయ్య, స్వేరో రవికుమార్, అంబేద్కర్ యువజన సంఘం,మక్తల్ సభ్యులు తల్వార్ నరేష్,శ్రీహరి బ్యాగరి, తేజ, రమేష్, మారుతి, అనిల్, గణేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ.రాజు



నవతెలంగాణ -అలంపూర్

గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని, మహిళల సకల హక్కుల కోసం సావిత్రిబాయి పూలే పోరాటం చేశారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజు అన్నారు. సోమవారం అలంపూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట సావిత్రిబాయి పూలే వర్ధంతి సభ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజు మాట్లాడుతూ విద్య ద్వారానే మహిళల విముక్తి సాధ్యపడుతుందని, నమ్మిన సిద్ధాంతం కోసం భర్తతో కలిసి 1848 జనవరి 1న మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించారని, కుల వ్యవస్థ కు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రులు అంటరాని కులాల సకల హక్కుల కోసం పోరాటం చేశారని అన్నారు. సమాజంలో కులతత్వం పురుష ఆదిత్యం, మహిళలు ఆత్మగౌ రవం, సమానత్వం, స్వేచ్ఛ స్వాతంత్రం, మహిళ సాధికారత కోసం అహర్ని శలు సావిత్రిబాయి పూలే శ్రమించారని అన్నారు. సామాజిక సమస్యలు మహి ళలను చైతన్యం చేయడం కోసం 1852 లో మహిళా సేవా మండల్ అనే మహిళా సంఘాన్ని స్థాపించారని తెలిపారు. మహిళా హక్కులే మానవ హక్కులను నినదించిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని అన్నారు. 1873 లో తన భర్త పూలేతో కలిసి సత్యశోధకు సమాజ్ ను స్థాపించి బాల్యవివాహాలకు, మూఢనమ్మకాలకు సతి సాగమనానికి వ్యతిరేకంగా వితంతువు పునర్వివాహాల కోసం అసమాన బ్రాహ్మణ వేదస్తకు వ్యతిరేకంగా ఉద్యమం చేశారన్నారు. 1897 లో మార్చి 10న ప్లేగు వ్యాధి బారిన పడి సావిత్రిబాయి పూలే కన్నుమూ శారని అన్నారు. కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆశన్న, కేవీపీఎస్ మండల కార్యదర్శి నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపా ధ్యక్షులు జయన్న, నరసింహ, బాలరాజు, మద్దిలేటి, గోపాల్, సుధాకర్ పాల్గొన్నారు.



నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండలంలో సోంపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే 128 వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బహుజన్ సమాజ్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దేవన్న మాట్లాడుతూ దేశంలోని బడుగు బలహీన వర్గాల ప్రజల విద్యకు తమ జీవితాలను దార పోసిన మాతృమూర్తులు పూలే దంపతులని అన్నారు. నిరంతరం బడుగు బలహీన వర్గాల ప్రజల విద్యకు తమ జీవితాలను ధారపోశారని అన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని దూరదృష్టతో పూలే దంపతులు ఆలోచించారని అన్నారు. పూలే దంపతులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా య సిబ్బంది గోపాల్, రాజేష్, శరణప్ప, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు జగదీశ్వరి, వంట సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులే..ఉపాధ్యాయులైన వేళ



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని వల్లంపల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు .విద్యార్థులు వివిధ స్థాయి అధికారులు గా టీచర్స్ గా విధులు నిర్వహించారు. కలెక్టర్ గా కావలి అక్షయ డీఈవోగా లొడ్డ శివరాజు, ఎంఈఓ కావలి నవీన్ యనగుంది భవ్యశ్రీ విధులు నిర్వహించారు..మిగిలిన విద్యార్థులు టీచర్స్ మరి విద్యార్థులు కు అర్థమయ్యేలా ఆకట్టుకునేలా బోధించడం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత ,ఉపాధ్యాయ బృందం శశిధర్ రెడ్డి ,సత్యపాల్, ఇందిరా దేవి విద్యార్థులు పాల్గొన్నారు

విద్యార్థులకు బంగారు పతకాలు



నవతెలంగాణ - మక్తల్

ఈ నెల 9న రంగారెడ్డి జిల్లా కొత్తూరు ప్రాంతంలో నేషనల్ లెవెల్ కరాటే అండ్ కుంగ్‌ఫూ పోటీలు నిర్వహించారు. ఈ ప్రాంతం నుంచి విద్యార్థులు పాల్గొని బంగారు వెండి , కాంస్య పథకాలతో పాటు. గ్రాండ్ ఛాంపియన్స్ నిలిచారు. అసమాన క్రీడలు ప్రదర్శించి బంగారు పథ కాలు సాధించిన విద్యార్థులు బీ.మాయ, దీక్షిత, నీ హాల్, కే. వర్షిత్, వీక్షిత. వెండి బతకాలు సాధించిన విద్యార్థులు అక్షిత, వంశీ కృష్ణ, కాంస్య పథకాలు సాధించిన వారు సంతోష్, నీతో, మొబీనా లో అసమాన క్రీడలు ప్రదర్శించి నారాయణపేట జిల్లాకు పేరు తీసుకురావాలని కరాటే చీఫ్ ఎగ్జామినర్ సి. అంబ్రేష్ సూచించారు.ఈ కరాటే స్పోర్ట్స్ కోటాలో ఉండడం చాలా అదృష్టం అన్నారు. కార్యక్రమంలో కరాటే వ్యవస్థాపకులు సలాం బిన్ ఉమర్, టోర్నమెంట్ ఇన్‌చార్జ్ మహమ్మద్ . సలీం, కరాటే మాస్టర్లు ధరణి ధనుష్ ,క్రిష్టాంగి, దీక్షిత, అక్షయ, హర్షవర్ధన్ , శంకర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .

వివాహవేడుకల్లో.. మాజీ జెడ్పీ చైర్‌పర్సన్



నవతెలంగాణ - ధరూర్

కే. టీ దొడ్డి మండలం సుల్తానపురం గ్రామం వివాహ వేడుకల్లో మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత తిరుపతయ్య హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కే.టీదొడ్డి మండలం పాగుంట గ్రామం పరమేష గౌడ్ నూతన గృహప్రవేశంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే. టీ దొడ్డి మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, సోమశేఖర్ రెడ్డి, గోవింద్, రంగస్వామి, రాజు, పటేల్ శ్రీనివాస్, హనుమంత్, ఎల్కూర్ నర్సింహులు, టీనర్ జగదీష్, దాడావై నర్సింహులు, ఆయా మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

5

జోగులాంబ-గద్వాల

మంగళవారం | మార్చి 11, 2025 | www.navatelangana.com

సత్వరమే ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదు దారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్క రించాలని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (38) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను పరిష్క రించాలని విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్‌కు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండి ంగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డీఓ శ్రీనివాస రావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

లేఔట్లను క్రమబద్దీకరించుకోండి : కలెక్టర్




నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అనధికార లేఔట్ల క్రమబద్దీకరణకు ఈ నెల 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకుంటే 25 శాతం రాయితీ లభి స్తుందని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సూచించారు. సోమ వారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ లక్ష్మీనా రాయణ, సంబంధిత అధికారులు, లేఔట్ ఓనర్లతో కలిసి లేఔట్ల క్రమబద్దీకరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనధికార లేఅవుట్ల క్రమ బద్దీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు. 2020 ఆగస్టు 26 నాటికి లేఔట్‌లో 10శాతం ప్లాట్లు రిజిస్టర్ అయితే, మిగిలినవాటికి కూడా ఎల్ఆర్ఎస్ కింద క్రమబద్దీకరణ అవకాశం కల్పించ బడిందన్నారు. సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో నూతన దరఖాస్తులు స్వీకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సి పల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్దీకరిస్తారన్నారు. లేఔట్ ఓనర్లు తాము చెల్లింపులు చేయడంతో పాటు, వినియోగదారులకు అవగాహన కల్పించి, వారు క్రమబద్దీకరణ కోసం చెల్లింపులు చేయడానికి ప్రోత్సహి ంచాలని సూచించారు. చెల్లింపులు చేసిన వారికి 3-4 రోజుల్లో అనుమతులు మంజూరు చేయబడ తాయని పేర్కొ న్నారు. మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ ప్రక్రియను ప్రాధాన్యతగా తీసుకుని, లేఔట్ ఓనర్లతో వాట్సాప్ గ్రూప్‌లు ఏర్పాటు చేసి, అవసరమైన పత్రాలు, ప్రభుత్వ ఉత్తర్వులను అందించాలన్నారు. ఎల్ ఆర్ఎస్ ద్వారా వచ్చే నిధులను లేఔట్లలో రోడ్లు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాల కల్పనకు వినియో గించబడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ లేఅవుట్లను క్రమ బద్దీకరణ చేసుకోవాలన్నారు. ఈ నెల 31 వరకు ప్ర భుత్వ అందించిన అవకాశాన్ని వినియో గించుకొని 25 శాతం రాయితీ పొందాలని అన్నారు.లేఔట్ ఓనర్ల సందే హాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో మున్సి పల్ కమిషనర్లు, టౌన్‌ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

తారనాథ్ ఆశయాలను కొనసాగిస్తాం

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎల్ఐసీ ఉద్యోగిగా చాలా కాలం పాటు ప్రజలకు సేవలు అందించి 2024 మార్చి 10న మృతిచెందిన తారనాథ్ ఆశయాలను కొనసా గిస్తా మని తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కోశాధికారి, తారా నాథ్ అన్న శంకర ప్రభాకర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎ. వెంకటస్వామి అన్నారు. సోమవారం గద్వాల పట్టణంలోని తారనాథ్ ఇంటి వద్ద తారనాథ్ మొదటి వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ఐసీ ఉద్యోగిగా ప్రజలకు సేవలు అందిస్తూ ఉద్యోగ, కార్మిక పోరా టాలలో చురుకుగా పాల్గొంటూ నిరంతరం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పరితపించేవాడని , ఎల్ఐసీ ఉద్యోగ సంఘం అయిన ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకుడిగా చాలా కాలం పాటు ఉద్యోగులకు సేవలందించారని అన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షునిగా ఉంటూ ఎల్ఐసీ ఉద్యోగులతో పాటు కార్మిక వర్గానికి తోడుగా ఉన్నారని ఆయన సేవలను కొనియాడారు. గద్వాల పట్టణంలో జరిగిన అనేక కార్మిక పోరాటాలలో తారానాథ్ పాల్గొన్నారని గుర్తు చేశారు. స్వార్థం కోసం కాకుండా సమాజం కోసం సేవ చేయాలనే ఆలోచన కొద్ది మందికి మాత్రమే ఉంటుందని, అలా ంటి వారిలో తారానాథ్ ఒకరని అన్నారు. తారానాథ్ ఆశయాలను కొనసాగిస్తూ సీఐటీయూ జిల్లాలో పోరాటాలు నిర్వహిస్తుందని, ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం పాటుపడతామని అన్నా రు. సీఐ టీయూ జిల్లా కార్యదర్శి వీ.వీ. నరసింహ, తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్, యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు చక్రధర్, ఎల్ఐసీ ఏజెంట్ల యూ నియన్ నాయకులు రజాక్, ఇస్మాయిల్, శ్రీనాథ్, రిటైర్డ్ మెడి కల్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ విజయ్ కుమార్, రిటైర్డ్ పీడీ గోపాల్, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఘట్టన్న, న్యాయవాది సంతోష్ కుమార్, అశోక్ కుమార్, శ్రీధర్‌లు మాట్లాడారు. ఈ కార్యక మంలో తారానాథ్ తల్లి లక్ష్మమ్మ, భార్య రమాదేవి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు , వివిధ యూనియన్ల నాయకులు , సభ్యులు పాల్గొన్నారు.

గొప్ప సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే

- కేవీపీఎస్ మండలకార్యదర్శి విజయ్‌కుమార్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాజోలి మండల కేంద్రంలోని డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ సెంటర్లో సోమవారం కేవీపీఎస్ ఆధ్వ ర్యంలో సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు తిప్పన, కేవీపీఎస్ మండల కార్య దర్శి విజయ్ కుమార్ నాయకులు మాట్లాడుతూ భారతదేశపు మొట్ట మొదటి మహిళా ఉపాధ్యా యు రాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఆమె చిన్నతనంలోనే బాలివాహాలు వద్దు అని పోరాడిన యోధురాలు భర్త మహాత్మ జ్యోతిరావు పూలేతో కలిసి అనేక స్వచ్ఛంద సేవా సంస్థలకు చేయూత అందిస్తూ దళితులు, బీసీలకు విద్యను అందించాలనే ఉద్దేశంతో సొంతగా పాఠశాల కట్టించిన మహోన్నతమైన వ్యక్తులు ,అలాగే ప్లేగు వ్యాధి వచ్చిన వ్యక్తులకు సేవ చేస్తూ వైద్యం అందించేవారని అన్నారు.ఆ క్రమం లోనే సావిత్రిబాయి పూలే కు ప్లేగు వ్యాధి సోకి మరణించిందని, ఆమె భారతదేశంలోని మహిళ లందరికీ స్ఫూర్తి ప్రదాత అన్నారు ముందుగా సావి త్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాల వేసి శ్రద్ధా ంజలి ఘటించారు. ఈ కార్యక్ర మంలో కేవీపీఎస్ నాయకులు రవి , మంజునాథ, బెంజమెన్ , క్రాంతి, మహేష్ , దస్తగిరి , సంజన , పారిశుద్ధ్య కార్మికులు లక్ష్మీదేవి, ఉమాదేవి, భీమేశ్వరి పాల్గొన్నారు.

వరికి బోనస్ ఇవ్వాలని.. కలెక్టరేట్ ఎదుట రైతుల ఆందోళన



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వం రైతుల నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యానికి బోనస్ వేయాలని డిమాండ్ చేస్తూ రైతులు సోమవారం కలెక్టరేట్ ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడారు. కొనుగోలు చేసిన వడ్ల రైతులకు రూ.500 బోనస్ ఇస్తానని ఇంతవరకు వేయకుండా మోసం చేసి రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ పంగనామాలు పెట్టా రన్నారు. జిల్లాకు కేటాయించిన రూ.33,86, 09800 కోట్ల బోనస్ బడ్జెట్‌లో సంగం మంది రైతు లకు కేవలం రూ.18, 25,87600 కోట్లు మాత్రమే అకౌంట్లో వేశారని అన్నారు. ఇంకా సగం మంది రైతు లకు రూ.15, 60,22 200 కోట్ల బోనస్ బడ్జెట్‌ను ఎప్పుడు వేస్తారని ప్రశ్నించారు. ఇంతవరకు రైతులకు సంపూర్ణంగా రైతు రుణమాఫీ చేయలేదు, ఇంకా జిల్లాలో రైతు భరోసా 83,030 మంది రైతులకు ఇవ్వలే దన్నారు. పేరుకే ఇందిరమ్మ రాజ్యం కానీ ఇది రాబంధుల రాజ్యం అని విమర్శించారు. రేవంత్ రెడ్డి కేవలం పదవిని కాపాడుకోవడం కోసం మాత్రమే ఢిల్లీకి మూటలు మోస్తూ ఇప్పటికే 40 సార్లు ప్రజాపాలన గాలికి వదిలేసి ఢిల్లీకి తిర గడం సిగ్గుచేటు అని అన్నారు. రాష్ట్రంలో రైతులను ఆగం చేస్తూ రైతుల ఉసురు పోసుకుంటున్న సీఎం తక్షణమే రైతు లకు క్షమాపణ చెప్పాలని డిమా ండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 400 పైగా రైతులు ఆత్మహత్యలు. ఈ ఆత్మహ త్యలు అన్ని కాంగ్రెస్ ప్రభు త్వ హత్యలేనని అన్నారు. రైతు లకు రుణమాఫీ చేయకుండగా, రైతు భరోసా ఇవ్వకుండా, ఆడబి డ్డలకు నెలకు రూ.2500 చొప్పున ఖాతాలో వేయ కుండా, రూ.4వేల పింఛన్ వేయ కుండా స్థానిక ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయ కులను నిలదీస్తామని అన్నారు. అధికారంలోకి రాగానే రూ.2 లక్షల రుణమాఫీ, ఎకరాకు రూ.15 వేల రైతు భరోసా ఇస్తానని చెప్పిన సీఎం ఇప్పుడు నిస్సి గ్గుగా మాట మార్చడం ఆయన వక్రబుద్ధి బయట పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అయిజ మండలంలోని బైనపల్లె రాజపురం పులికల్లు చిన్న తండ్రపాడు రైతులు నూర్ పాషా, కురువ బందే నవాజ్, మహ బూబ్ ఆలీ, అల్లం పాషా, చంద్రశేఖర్ రెడ్డి, ఉరుకుందు, మౌలాలి, ఆంజనేయులు, జాకీర్, మైబు, మల్లేష్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ - గట్టు

జిల్లా అక్షరాస్యత 49 శాతం నుంచి వందశాతానికి పెంచేందుకు కృషి చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాచర్ల ప్రకాష్ కోరారు. సోమవారం కలెక్టర్ బీ. ఎం సంతోష్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో విద్యా హక్కు చట్టం క్రింద 25 శాతం పేదలకు ఉచితంగా సీట్లు ఇవ్వాలని, అధిక ఫీజులు అరికట్టాలని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో విద్యలో, అభివృద్ధిలో వెనకబడి పోయిన జోగులాంబ గద్వాల జిల్లా ప్రాంతాన్ని ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేయాలని, డ్రాపౌట్స్ అరికట్టాలని, నాణ్యమైన విద్య పేద పిల్లలకు అందే విధం గా చేయాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ విద్యార్థుల మీద దృష్టి పెట్ట కుండా సీసీఎస్ నియమాలు, అదేవిదంగా విద్య హక్కు చట్టం 2009, సెక్షన్ 12 ప్రకారంగా ప్రైవేటు పాఠశాలలో పేద పిల్లలకు 25శాతం ఉచితంగా సీట్లు వచ్చే అకాడమీక్ ఇయర్ నుంచి ఫ్రీ అడ్మిషన్స్ నోటిఫికేషన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ 25శాతం ఉచితంగా సీట్లు ప్రైవేటు పాఠశాలలో వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ - గట్టు

మండలంలోని అంతంపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మంజూరైన రూ.15 లక్షల సీసీరోడ్ పనులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు.. సోమవారం అంతంపల్లి గ్రామానికి మాజీ సర్పంచ్ ఆంజనే యులు గౌడ్‌తో కలిసి సీసీరోడ్లకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీసీరోడ్లు గ్రామాల్లో వేయడం వల్ల గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని, గ్రామాల్లో మంచి వాతావరణం పారిశుద్ధ్యం ఉంటాయని, గుత్తేదారు సకాలంలో నాణ్యతతో కూడిన రోడ్డు వేయాలని గుత్తేదారును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ పంచాయతీ కార్యదర్శి రవీందర్ గౌడ్, రామిరెడ్డి వేమారెడ్డి ,తిక్కయ్య ,ఆంజనేయులు తిమ్మప్ప ,డీలర్ భీమన్న రాముడు నర్సింలు ,శివప్ప ,జయరాం గౌడ్ ,ప్రవీణ్ రామాంజనేయులు, మల్దకల్ తదితరులు పాల్గొన్నారు.

25న ప్రాంతీయ తపాల పెన్షన్ అదాలత్

- ఏఎస్పీ ఎల్ సైదానాయక్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఈ నెల 25న వీడిమో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ ప్రాంతీయ తపాల పెన్షన్ అదాలత్ నిర్వహించనున్నట్లు గద్వాల్ అసిస్టెంట్ పోస్టల్ సూప రింటెంటెంట్ ఎల్ సైదా నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్ట్ మాస్టర్ జనరల్ హైదరాబాద్ రీజియన్ కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఫిర్యాదులు, అభ్యంతరాల స్వీకరణకు చివరి తేదీ ఈ నెల 20 అని చెప్పారు. హైదరాబాద్ రీజియన్ ప్రాంతం పోస్టల్ ఉద్యోగుల పెన్షన్ విషయాలకు సంబంధించిన ఫిర్యాదులను ది అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్, పోస్ట్ మాస్టర్ జనరల్ కార్యాలయం, హైదరాబాద్ రీజియన్, తెలంగాణ సర్కిల్, డాక్ సదన్, 5వ అంతస్తు, అబిడ్స్, హైదరాబాద్-500001 చిరునామాకు పోస్ట్ ద్వారా ఫిర్యాదులు పంపవచ్చని సూచించారు.

హైదరాబాద్‌కు తరలిన ఎస్‌ఏసీ సభ్యులు



నవతెలంగాణ - గట్టు

ఎస్ఏసీ సభ్యులకు హైద్రాబాద్‌లో జరిగే రెండురోజుల శిక్షణా కార్యక్ర మానికి గట్టు మండల కేంద్రం నుంచి సోమవారం హైదరాబాద్‌కు సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులు తరలివెళ్లారు. మొదటి విడతగా 50 మంది ఎస్ ఏ సీ సభ్యులు వెళ్లారు. అలాగే రెండో విడత కూడా త్వరలో సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని వారికి కూడా శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఇన్‌చార్జ్ ఏపీఎం జయకర్ తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సత్య కళ , సీసీలు రామకృష్ణ, జ్యోతి , దేవదాసు , సుదర్శన్ , ఆంజనేయులు, శివకుమార్, ఆయా గ్రామాల గ్రామ సంఘం లీడర్లు సోషల్ యాక్షన్ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

- సూపరింటెండెంట్ ఇందిరా



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రోగులకు మెరుగైన సేవలు అందించాలని 108, 102 సిబ్బందికి సూపరిండెంట్ ఇందిరా సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఇందిరాను 108 జిల్లా కో ఆర్డినేటర్ రత్నమయ్య మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గద్వాల ,అలంపూర్ నియో జకవర్గాలలో 108,102 ద్వారా చేపట్టే సేవలపై జిల్లా కో ఆర్డినేటర్ రత్నమ య్యతో డాక్టర్ ఇందిర అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇంకా మెరుగైన సేవలు అందించాలని ,108,102 లో పనిచేసే సిబ్బంది కి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 108,102 సిబ్బంది శ్రీనివాస్, జహంగీర్ భాష, ఆంజనేయులు, ఈదన్న తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను పరిష్కరించాలి

- ఎస్పీ టీ. శ్రీనివాసరావు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ కార్యాల యంలో ఎస్పీ టీ. శ్రీనివాసరావు బాధితుల నుంచి 10 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించాలని ఆయా పోలీస్ స్టేషన్ల ఎస్ఐలకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వా రానే పరిష్కరించుకోవాలని, ఏలాంటి ఆవేశాలకు లోను కారాదని, చట్టాన్ని ఉల్లంఘించరాదని,పోలీస్ స్టేషన్లకు, ప్రధాన కార్యాలయాలకు వెళ్లేవారు మధ్య వర్తులను తీసుకువెళ్లరాదని, బాధితులు మాత్రమే ధైర్యంగా వెళ్లి ఫిర్యాదు చేయా లని ఫిర్యాదుదారులకు సూచించారు. పోలీసులు బాధితులు తీసుకొవచ్చే ఎలాం టి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని ఒకవేళ పెండింగ్ ఉంటే అం దుకు సంబంధించి సమాచారాన్ని ఫిర్యాదుదారులకు తెలియజేయాలని, వీలైనంతవరకు ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీ సులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధు నాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు పెరుగు తున్నాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ,అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గద్వాల్, ఆలంపూర్, శాంతి నగర్ సీఐ లు టీ. శ్రీను, రవి బాబు, టాటా బాబు తదితరులు పాల్గొన్నారు.

బొలెరో వాహనాన్ని ఢీకొట్టిన ట్రాక్టర్

- ముగ్గురి పరిస్థితి విషమం
- 30 మందికి స్వల్ప గాయాలు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

40 మంది కూలీలతో వెళ్తున్న బొలెరో వాహనంను ట్రాక్టర్ ఢీకొనడంతో 30 మంది కీ స్వల్ప గాయాలు కాగా ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. క్షత గాత్రులకు మెరుగైన చికిత్స కోసం కర్నూల్‌కు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి . జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం పాతపాలెం, జాంపల్లి గ్రామాలకు చెందిన 40 మంది కూలీలు ఎర్రవల్లి మండలం ధర్మారం గ్రామం లోకి మిర్చి పనులకోసం బోలేరా వాహనంలో వెళ్తుండగా జమ్మిచేడు దగ్గర కూలీలతో వెళ్తున్న బొలెరో వాహనంను ట్రాక్టర్ ఢీకొట్టడంతో 40 మంది కూలీలు వాహనంలో ఇరుక్కుపోయారు. కూలీలను ఒక్కొక్కరినీ బయటికి తీసి 108 వాహనంలో గద్వాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని కర్నూలు ఆస్పత్రికి తరలించారు. మరో 25 మందికి గద్వాల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. గాయాలైన వారంతా దినసరి కూలీలు కావడంతో వాటి కుటుంబ సభ్యుల్లో ఆందో ళన నెలకొంది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు.

క్షతగాత్రులకు పరామర్శ..

గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మిచేడు దగ్గర సోమవారం బొలెరో వాహన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన 31మందిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. ఈ విషయం తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, పీఏ సీఎస్ చైర్మన్ ఎం.ఏ సుభాన్‌ని, జమ్ములమ్మ ఆలయ చైర్మన్ వెంకట్రాములు ని ఆసుపత్రికి పంపించి క్షతగాత్రులను పరామర్శించి పరిస్థితిని అడిగి తెలుసుకుని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే క్షతగా త్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. వీరితో పాటు పూడూర్ మాజీ సర్పంచ్, భగీరథ వంశీ, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన చికిత్స అందించాలి..

నియోజకవర్గంలోని కేటీదొడ్డి మండలం పాతపాలెం గ్రామానికి చెందిన కూలీలు జీవన ఉపాధికై ధర్మవరంకు వెళ్తున్న బొలెరో వాహనం ప్రమాదవశాత్తు గద్వాల మం డలం జమ్మిచేడు దగ్గర బొలెరో, ట్రాక్టర్ ఢీకొన్నాయి. దీంతో ఏడు గురికి తీవ్ర గాయాలు కావడంతో వారిని క ర్నూల్ ఆస్పత్రికి తరలించగా మరికొంతమందిని గద్వాల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని తెలుసు కున్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ప్రమాదంలో గాయపడ్డ బాధితులను గద్వాల ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో పరామ ర్శించారు. వారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమ వా రం జరిగిన సంఘటన చాలా బాధాకరమని, ముఖ్యంగా పరిమితికి మిం చి వాహనాల్లో ఎక్కువ మందిని తరలిం చా రని, ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, ముఖ్యంగా పోలీసుశాఖ దీనిపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక దృష్టి పెట్టా లని, ఈ ప్రమాదానికి కారణమైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, లవన్న, విష్ణు, జమ్మన్న, కే.పీ. రామకృష్ణ, వెంక టేష్, బట్టు రంగస్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు..



గట్టు : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఇంటర్మీడియట్ పరీ క్షలు జరిగాయి. నాలుగో రోజు సెకండ్ ఇయర్ ఇంగ్లీష్ విద్యార్థులు జనరల్ 287 మంది విద్యా ర్థులకు గాను 281 మంది విద్యా ర్థులు హాజర య్యారు . ఒకేషనల్ విద్యార్థులు 65 మంది విద్యార్థులకు గాను 62 మంది విద్యా ర్థులు హాజరైనట్లు చీఫ్ సూపరిండెంట్ కె హెచ్ డి రాజు డిపార్ట్మెంట్ ఆఫీసర్ కాశీ విశ్వనాథ్ తెలిపారు.

అన్నదానం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం ప్రభుత్వ ఆస్ప త్రిలో రోగులు, సహాయకులకు అన్న దానం నిర్వహి ంచారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి బీ ఆర్ ఎస్ కార్య కర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పతి వద్ద రోగులకు బ్రేడ్లు, పండ్లు వంటి పౌష్టికాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాముడు, భీమన్న, రామకృష్ణ, రామ్ కుమార్, ప్రతాప్ , జగదీష్, నీలాహళ్లి రేలంగి, బజారి, రాజు, కరాటే శ్రీను, పరుశురాం, సుధాకర్, తిక్కయ్య మధు , వీ.కుమార్, ప్రసాద్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఉమ్మడి మహబూబ్‌నగర్

మంగళవారం | మార్చి, 11.2025 | www.navatelangana.com

ఆట్టహాసంగా చౌడేశ్వరి దేవి శకటోత్సవాలు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్



మండలంలోని మంగనూర్ గ్రామంలోని చౌడేశ్వరి దేవి శకటోత్సవాలు ఆ యాదవ సోదరులు సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రతియేటా నిర్వహించే చౌడేశ్వరి దేవి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు నిర్వహించిన శకటోత్సవాల్లో ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొని ఎడ్లబండ్ల ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం చౌడేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గొర్రె పోట్టేల శకటం పలువురుని ఆకట్టుకుంది. కార్య క్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బైకాని శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు, యాదవ సంఘం అధ్యక్షుడు మాసయ్య, సభ్యులు తదితరులు ఉన్నారు.

యువత సామాజిక బాధ్యతగా మెలగాలి

- మాజీ సర్పంచ్ అవంతి శంకర్



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

యువత సామాజిక బాధ్యతగా మెలగాలని మాజీ సర్పంచ్ అవంతి శంకర్ అన్నారు. మండలంలోని శాయిన్ పల్లిలో సోమవారం 2003లో ఏడవ తరగతి బ్యాచ్ గ్రామ యువకులు బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను పాఠశాల విద్యార్థులతో ప్రారంభింపజేసి మాట్లాడారు. సామాజిక స్పృహతో నలుగురికి ఉపయోగపడే కార్య క్రమాలు యువత చేపడితేనే ఆగ్రామాభివృద్ధి సాధ్యవ వుతుందన్నారు. వేసవి కాలంలో దూరప్రాంతాలకు ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులు దాహార్తి తీర్చేందుకు స్వంత డబ్బులతో ఏర్పాటు చేసిన య వకులను అభినందించారు. మరింతా మంది యువక లు ఇలాంటి సేవ కార్యక్రమాలు చేపట్టి నలుగురి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

బ్రైడల్ మేకప్ పై వర్క్ షాప్



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

బిజినేపల్లి మండల పరిధిలోని పాలెంలో గల శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ ఆండ్ సైన్స్(ఎ) కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఉమెన్స్ ఎంఫవర్ మెంట్ శాఖ ఆద్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాములు అధ్యక్షతన విద్యార్థినిలకు మోడలింగ్ హేయిర్ స్టైల్ పై వర్క్ షాప్ నిర్వహించారు.ఈ వర్క్ షాప్‌లో రిసోర్స్ పర్సన్ ఎంవిఎస్ డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ విభాగంలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న జాస్పర్ సుకీర్తి విద్యార్థినిలకు కేశాలంకరణ, బ్రైడల్ మేకప్ గురించి వివరిస్తూ వేసి చూపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినిలు తమ ముఖ సౌందర్యం కోసం, కురుల సౌందర్యం కోసం ఏ బ్యూటీ పార్లర్ కోసం వెతకాల్సిన అవసరం లేదని మన ఇంట్లోనే లభ్యమయ్యే వివిధ వనరులను పయోగించి సౌందర్యం మెరుగు పరచుకోవచ్చని సూచించారు.అంతకు ముందు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా అధ్యాప కులను శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు..ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉమెన్స్ ఎంఫవర్ మెంట్ కన్వీనర్ డాక్టర్ పద్మజ, లైబ్రేరియన్ డాక్టర్ వర్కాల శ్రీనివాసులు,అధ్యాపక బృందం డాక్టర్ సుష్మ, నాగరాజు, శివ, డాక్టర్ నాగలింగం,డాక్టర్ రాధాకుమారి,డాక్టర్ స్వప్న, వెంకటయ్య, ప్రవళిత, సీనియర్ అసిస్టెంట్ కవిత,రమేష్, యాదగిరి, మనోజ్ కుమార్,రమ్య, ప్రకాష్ బాబు, మహేశ్వర్ జి, విద్యార్థులు, హాజరయ్యారు.

వ్యాపారస్తులకు సీసీ కెమెరాలపై అవగాహన సదస్సు.

నవతెలంగాణ నవాబ్ పేట

మండల కేంద్రంలో ఉన్న వ్యాపారస్తులు కిరాణా షాపుల్లో, హొటల్లో బట్టల షాపులలో సంబంధించిన ఏదేని దుకాణాలలో యజమానులు సీసీ కెమెరాలు భద్రతపరంగా ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై విక్రం సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో కొన్ని సందర్భాలలో అత్యధికంగా రద్దీ గా ఉన్న చోట దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు ఉంటే తమ వస్తువులు భద్రంగా ఉంచుకోవచ్చని సూచించారు. రోడ్డుపై ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా తమ దుకాణాలలో ఎలాంటి దొంగతనాలు జరిగిన తమ దృష్టికి తీసుకురావాలని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు. కార్యక్రమంలో వ్యాపార సంఘం మండల అధ్యక్షుడు సుధాకర్ చారి, మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్ వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



కల్వకుర్తిలో..

నవతెలంగాణ - తెలకపల్లి

సావిత్రిబాయి పూలే దేశానికి అందించిన ఆశయాలను కొనసాగిద్దామని నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ అన్నారు. సోమవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం దగ్గర సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ సంపత్ కుమార్, నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు పాదాల రాము, స్వేరోస్ నాయకులు అఖిల్, శ్రీకాంత్,రాజు, కృష్ణ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు ఎదగాలి భారతదేశ మొదటి మహి ళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త సావిత్రి బాయి భారతదేశ సమాజానికి స్ఫూర్తిదాయకమైన మహిళ సావిత్రిబాయి పూలే విద్యాప్రదాత సావిత్రి భాయిపూలే సావిత్రి జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలి మండల పరిధిలోని గంగారం ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి128వ వర్ధంతి నీ ఉపాధ్యా యులు విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలకృష్ణారెడ్డి మహా నియుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అర్ధాంగి సమాజ మార్పు కోరిన మానవతా మూర్తి కవయిత్రి గాయ కురాలు సావిత్రిబాయి పూలే. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణారెడ్డి ఉపాధ్యాయులు రాజప్ప, అశోక్ కుమార్ ,మహమూద్ ,కుములయ్య, శ్రీకాంత్ రెడ్డి ఊర్మిళ, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతిని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. తాలూకా అధ్యక్షులు రాజేందర్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, విజయ్ గౌడు, మబ్బు సాయన్న తదితరులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గంగాధర్, రాంభూపాల్, రాం పర్వతాలు, కృష్ణ గౌడ్, జమ్ముల శ్రీకాంత్, బాబీ దేవ్, భాను చందర్, మల్లేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ మండల కేంద్రంలో నాగర్ కర్నూల్ జిల్లా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెబ్బేటి విజయుడు జ్యోతిరావు పూలే విగ్రహానికి మరియు సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా విజయుడు మాట్లాడుతూ దేశంలో చదువు రానటువంటి నిరుపేదలకి శూద్ర జాతులకి తాను చదువు నేర్చుకుని ప్రతి ఒక్కరికి చదువు నేర్పిన మహాతల్లి అట్లాంటి మహాతల్లిని స్మరించుకోవడం మనల్ని మనం స్మరించుకున్నట్టే అని అన్నారు.కార్యక్రమంలో తుమ్మల శివుడు, కుర్మయ్య, చింతలపల్లి కుర్మయ్య, ప్రకాష్, అంజి, లక్ష్మీనారాయణ, వెంకటస్వామి, నాగయ్య, బాలస్వామి, కృష్ణయ్య దేవేంద్రం తదితరులు పాల్గొన్నారు.



బీజనేపల్లిలో..



కొల్లాపూర్‌లో..

మహబూబ్‌నగర్ డెస్క్ : దేశంలో తొలి ఉపాధ్యాయురాలిగా మహిళలకు స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే అని రాష్ట్ర దళిత నాయ కుడు మంగి విజయ్, మాజీ మార్కెట్ చైర్మన్ గంగనమోని కిరణ్ అన్నారు.బీజనేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం సావిత్రిబాయి పూలే 128వ వర్గంతి పురస్కరించుకొని ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షుడు సత్యశీల సాగర్, అల్లోజీ, రాజేందర్ గౌడ్, ఊర్కొండ రఘుబాబు, శంకర్, జుర్రు కృష్ణ, గంగనమోని శివ, పర్వతాలు, నరేందర్ గౌడ్, బాలలక్ష్మయ్య, చిన్నయ్య, అంజాద్, రాము, యశ్వంత్ ఉన్నారు.

ఎవరీ ... ఎస్ఆర్ఆర్

- పలకరింపులో మేటి
- సహకారంలో లేరు అతనికి సాటి

నవతెలంగాణ
-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



అతను చదివింది ప్రభుత్వ పాఠశాలలోనే. అయినా ఎదిగారు ఉన్నత శిఖరాలకు. ఆయన ఎదిగింది పేదింటి కుటుంబంలో అయినా ప్రపంచంలోనే అగ్రదేశం అయిన అమెరికాలో కాలు పెట్టారు. ప్రముఖ ఎన్ఆర్ఐగా పేరు తెచ్చుకున్నారు. అమెరికా వాసులతో పాటు అక్కడి ప్రవాస తెలంగాణ అంధ్రవాసుల మన్ననలను చురగొన్నాడు. తన యుక్తి, శక్తితో అనేక కంపెనీలకు యజమాని అయ్యారు. ఎంత సంపాదించినా... నా కుటుంభం బాగు కోసమే కదా అని ఒక సారి ఆలోచన చేశాడు.స్వదేశం వచ్చినప్పుడల్లా ఆయన తన సొంత ప్రాంతంలో తిరిగి గ్రామాల ప్రజల సమస్యలను తెలుసుకొన్నాడు. ఈ ప్రాంతంలో ఉన్న అనేక మంది పేదలు, అబాగ్యులు, అనాధలు సమస్యలతో బాద పడటాన్ని చూసి ఆయన చలించిపోయాడు. అందుకే తన వంతు సహకారంతో కొంత మేలు చేయాలని అనుకున్నాడు. వదిలో ఆలోచన రాగానే వెంటనే ఆయన ఐక్యతా పౌండేషన్ ఏర్పాటు చేశారు.సొంత డబ్బులతో పౌండేషన్ నడుపుతూ...పేదలను ఆదుకునే యజ్ఞానికి శ్రీకారం చుట్టారు. సుమారు రెండున్నర ఏళ్ల కాలంలో ఆయన సొంత డబ్బులను నీళ్లలా ఖర్చు చేశారు. గుడికి బడికి పేదోడికి ఇలా అన్ని రంగాలలో సొంత డబ్బులతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అతనే కల్వకుర్తి నియోజకర్గం వెల్దండ మండలం చౌదరిపల్లి గ్రామానికి చెందిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి.





ఈ ప్రాంతంలో ఇప్పుడు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పేరు తెలియని వారు లేరు. పురుషులకు మహిళలకు జాబ్‌మేళాలు నిర్వహించి అనేక మందికి ఉద్యోగాలు ఉపాది కల్పించారు. జీర్ణావస్థలో ఉన్న దేవాలయాలను పునరుద్దరణ చేయడంతో పాటు కొత్తవాటిని నిర్మించడానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేశారు. రూ. 8 కోట్లతో తన సొంతూరు మహమ్మదాబాద్ మండలం చౌదరిపల్లి గ్రామంలో ఆంజనేయ గుడి నిర్మాణం చేయించారు. కంటి సమస్యలు ఉన్న వారికి ఆపరేషన్ చేయించి ఉచిత అద్దాలు అందించి కంటి చూపు కల్పించిన మహొన్నత వ్యక్తి ఆయన. అంబులెన్సులను ఏర్పాటు చేసి హైదరాబాద్‌లో అత్యవసర చికిత్స అందించేలా సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఇక పాఠశాలల్లో మంచి నీటి సౌకర్యంతో పాటు పిల్లలకు పుస్తకాలు, బట్టలు సైతం అందించారు. ఇక పోటీ పరీక్షలకు పోయేవారికి ఉచిత శిక్షణతో పాటు మెటేరియల్ అందించారు. గ్రామాలకు సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేశారు. మహిళలకు ఉచితయ కుట్టుశిక్షణ ఇప్పించారు.నిరుపేలకు సొంత ఇంటి నిర్మాణం చేసి ఆదుకున్నారు. ఇక ఎవరైనా మరణిస్తే... ప్రమాధాలకు గురైతే అదుకునే ఆపద్బంధువుగా ఆదుకుంటున్నారు. ఇలా చెబుతూ పోతే ప్రతి గ్రామంలో ఆయన సహాయం చేయని గ్రామం అంటూ లేదు. ప్రతి సామాజిక వర్గానికి అయన ఆర్థికంగా సహాయ సహకారాలు అందించారు అనడంలో ఏలాంటి అతిషయోక్తి లేదు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆయనకు టాస్క్ సీఓఓ గా బాద్యతలను ఇచ్చి గౌరవించింది. ఇప్పుడు ఈ నియోజ కవర్గంలో ఏ గ్రామానికి పోయిన ఎవరీ ఎస్ఆర్ర్ అంటూ ఆరా తీస్తున్నారు.